18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 27 జనవరి 2025 | పేజీలు 11

## అవార్డుతో మరింత బాధ్యత పెరిగింది

# ఉత్తమ సేవ అధికారిగా హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకేష్

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆదివారం చిత్తూరు నగరపాలక సంస్థ ఆరోగ్య విభాగ అధికారి డాక్టర్ లోకేష్‌కు ఉత్తమ అధికారిగా అవార్డును జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. ఉత్తమ సేవలందించిన అధికారిగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న డాక్టర్ లోకేష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకోవ డం ఆనందంగా ఉందన్నారు.



ఈ అవార్డుతో తనలో మరింత ఉత్సాహం పెరిగిందని దీనిని ఆదర్శంగా తీసుకొని మరింత సేవలను నగర పాలక సంస్థకు అందిస్తానని తెలిపారు. నిరంతరం తలను విధి నిర్వహణలో ప్రోత్సహించిన చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, కమిషనర్ నరసింహ ప్రసాద్‌లకు కృతజ్ఞతలు, నగరపాలకసంస్థ పరిధిలో శానిటేషన్ విభాగానికి సంబంధించి ప్రజల మన్ననలు పొందడానికి ప్రధాన కారకులైన తమ సిబ్బందికి అభినందనలు తెలిపారు.

## జిల్లా అభివృద్ధిలో ముఖ్యమంత్రి మార్క్

# ముఖ్యమంత్రి ఆశయసాధనకు కృషి

**గణతంత్ర దినోత్సవ నినాదం సంస్కృతి సంరక్షణ దేశ అభివృద్ధి**

**బీపీఎల్ రైస్ కార్డు కలిగిన వారికి ప్రతి సంవత్సరం మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ**

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరుబ్యూరో, మేజర్‌న్యూస్:**

ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా జిల్లాలో పాలన కొనసాగుతోందని ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథ కాలను ప్రజలకు అందించి జిల్లా అభివృద్ధిలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మార్క్ ప్రజల ముందు కనిపిస్తోందని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలో పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో జాతీయ పతాకావిష్కరణ గావించా రు. అనంతరం జిల్లా లోని వివిధ శాఖలు సాధించిన అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంవత్సరం గణతంత్ర దినోత్సవం యొక్క నినాదం "సంస్కృతి సంరక్షణ, అభివృద్ధి" అని అన్నారు. ముందుగా దేశ రక్షణలో బంగారుపాళ్యం మండలానికి చెందిన వరద రాజులు కుమారుడు, పంగల కార్తిక్ యాదవ్ తన ప్రాణాలను అర్పించారని ఆయన ఆత్మకు శాంతి చేకూ రాలని ప్రార్థిస్తున్నాని, జిల్లా ప్రజల తరపున ఆయన కుటుంబానికి ప్రగాఢసానుభూతిని తెలిపారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలోని అన్ని జిల్లాల అభివృద్ధికి సంబంధించి ఓ విజన్ అందించాల ని, ముఖ్యమంత్రి విజన్ మార్కును జిల్లాల అభివృద్ధిలో ప్రజలముందుకు తీసుకొచ్చి జిల్లా అభివృద్ధికి కృషి చేస్తు న్నామన్నారు. ప్రభుత్వ నిర్దేశలక్ష్యాలను అమలు పరచ డంలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా ప్రజలకు సేవ చేస్తు న్నామన్నారు. గత సార్వత్రిక ఎన్నికలు

మిగతా 2లో

# వేడుకగా గణతంత్ర దినోత్సవం

**పోలీస్ పరేడ్ మైదానంలో పండుగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించిన జిల్లా యంత్రాంగం**

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాలు, స్టాల్స్**

**ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన డాగ్ షో**




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

అంగరంగ వైభవంగా పండుగ వాతావరణంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు తిరుపతిలోని స్థానిక పోలీస్ పరేడ్‌మైదానంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్ పాల్గొన్నారు. వేదిక వద్దకు చేరుకున్న జిల్లా కలెక్టర్‌కు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ జాతీయ పతాకాష్కరణ గావించి, జాతీయ గీతాలాపన అనంతరం పోలీస్ పెరేడ్ మైదానంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీతో కలసి ఓపెన్ టాప్ వాహనంలో పోలీస్ పరేడ్ మైదానంలో సందర్శించి, పోలీసు గౌరవ వంద నం స్వీకరించారు. అనంతరం కలెక్టర్ జిల్లా ప్రగతి నివేదికను సభను ఉద్దేశించి ప్రసంగించారు.

**ప్రభుత్వ అభివృద్ధి పథకాలను తెలిపే శకటాల ప్రదర్శన**

విద్యాశాఖ, డ్వామా, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ, క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సు, 108, 104, పర్యాటక శాఖ, పరిశ్రమల శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, స్కిల్ డెవలప్మెంట్, పీఎం విశ్వకర్మ, పీఎం ఇంటర్న్ షిప్, హౌసింగ్

మిగతా 8లో

# ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరణ



**ఎమ్మెల్యే ఎమ్మెల్యే పులివర్తి నానికి మహిళలు హారతులు పట్టి తిలకం దిద్ది ఘన స్వాగతం పలికిన కూటమి నాయకులు, కార్యకర్తలు**

**రామచంద్రాపురం, మేజర్‌న్యూస్:**

మండలంలోని రావిళ్ళవారిపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నానికి గ్రామ ప్రజలు, కూటమి నాయకులు ఘనస్వాగతం పలికారు. అనం తరం నూతనంగా ఏర్పాటు చేసిన నంద మూరి తారక రామారావు విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. కూటమి నాయకులతో కలిసి గజమాల వేసి నివాళులర్పించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలలలో ఈ గ్రామంలో నందమూరి తారక రామారావు విగ్రహం

మిగతా 2లో

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పండుగ వాతావరణంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

**విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనపరచిన 317 మంది ప్రభుత్వ ఉద్యోగులకు ప్రశంసా పత్రం అందించిన కలెక్టర్**





**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** భారతదేశ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా కలెక్టర్ నేతృత్వంలో అత్యంత ఘనంగా ఆహ్లాదకర వాతావరణంలో దేశభక్తిని, దేశాభివృద్ధి చాటేవిధంగా ఈ కార్యక్ర మాన్ని ఆదివారం చిత్తూరు పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో జరిపారు. ముందుగా జాతీయపతాకాన్ని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఎగుర వేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ మణికంఠ చందోలు స్వాగతం పలికారు. పతాకావిష్కరణ అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీతో కలసి పోలీస్ పెరేడ్‌ను తనిఖీ చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల ద్వారా సాధించిన అభివృద్ధిపై

మిగతా 8లో

## ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరణ

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నాడు. ఈ గ్రామంలో విగ్రహం ఏర్పాటుకు కృషి చేసిన గ్రామంలోని ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలను ఎమ్మెల్యే పులివర్తి నానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి , చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చిన్నబాబు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు జనార్దన్ చౌదరి, రావిళ్ల గిరిబాబు,నరసింహారెడ్డి, ఉమాపతి నాయుడు, జేడీ జగన్, రాయల్, కోటేశ్వర్ రెడ్డి,కోర హరి ప్రసాద్ నాయుడు, సురేంద్ర నాయుడు, ముని రామిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, సుబ్రహ్మణ్యం యాదవ్,సునీల్ యాదవ్,కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

## ప్రజాసేవలో ప్రతిభ చూపిన ఉద్యోగులకు అవార్డులు

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండల చరిత్రలో అరుదైన ఘట్టం ఆవిష్కృతమైంది. ఇప్పటివరకు ఎన్నడూ లేని విధంగా విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు గౌరవం దక్కింది. వాకాడు సీఐ హుస్సేన్‌కు డివిజన్ స్థాయిలో ఉత్తమ అధికారిగా గౌరవం దక్కింది. అలాగే వాకాడు స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ మనోహర్ కూడా డివిజన్ స్థాయిలో అవార్డు వచ్చింది. అదే విధంగా వాకాడు పంచాయతీ సెక్రటరీ ప్రవల్లికకు జిల్లాస్థాయిలో అవార్డు వచ్చింది. అదే విధంగా డివిజన్స్ స్థాయిలో మహిళా సంరక్షణ కార్యదర్శి సుమలత, పంచాయతీ కార్యదర్శి కే.రమేష్‌లకు డివిజన్ స్థాయిలో గుర్తింపు దక్కేలా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా సమక్షంలో అవార్డు పొందారు. దీంతోపాటు వాకాడు మండల స్థాయిలో 50 మంది ఉద్యోగులకు అవార్డులు దక్కడం ఇప్పటివరకు జరగలేదని ఇదో మంచి పరిణామమని ఉద్యోగస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు సహకరించిన ఎంపీడీవో అన్నపూర్ణ రావుకు కృతజ్ఞతలు తెలియ జేశారు.





## ఎంపీడీఓ పటాన్ రఫీ ఖాన్‌కు ఉత్తమ అవార్డు

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఎంపీడీవో పటాన్ రఫీ ఖాన్ ఉత్తమ అవార్డు వరించింది ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవాల సందర్భంగా తిరుపతిలో జరిగిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును ఎంపీడీవో పటాన్ రఫీ ఖాన్ అందుకోవడం జరిగింది. విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన నేపథ్యంలో ప్రశంశా పత్రము ప్రధానం చేశారు ముఖ్యంగా మండలంలో చార్జ్‌తీసుకొని 18నెలల కాలంలో మూడు ఉత్తమ అవార్డులు అందుకున్నారు. ప్రత్యేకించి, రోడ్లు, తాగునీరు, విద్యుత్, ఆరోగ్య వంటి అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు సచివాలయ లోని వివిధ శాఖల సిబ్బంది, మండలంలోని అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు ఇస్తున్న సహకారం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మార్గదర్శకత్వం వల్లే మూడుసార్లు అవార్డు సాధించారని తెలిపారు.



## నర్సింగ్ విద్యార్థి ఆత్మహత్య



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** నర్సింగ్ చదువుతున్న ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పెనుమూరు మండలంలోని ఎస్‌వివి నర్సింగ్ కళాశాలలో బిఎస్సి నర్సింగ్ చదువుతున్న ఓ విద్యార్థి హాస్టల్ రూంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం చోటుచేసుకుందని స్థానికులు తెలిపారు. బిఎస్సి నర్సింగ్ సెకండియర్ చదువుతున్న బీహార్‌కు చెందిన శ్వేతప్రియ అనే విద్యార్థి హాస్టల్ రూంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుందని స్థానికులు విద్యార్థినులు యాజమాన్యానికి సమాచారం అందించారు. చిత్తూరు తాలూకా సీఐ సమాచారం అందుకుని కేసు నమోదు చేసి శ్వేత ప్రియ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి తరలించినట్లు తెలిపారు.

## పారిశుద్ధ్యం కార్మికురాలుకు కలెక్టర్ సత్కారం

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా పురస్కరించుకుని అనంతరం విది నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన తిరుపతి జిల్లా లోని పలువురు అధికారులకు పురస్కారాలు అందించారు. ఇందులో భాగంగా సూళ్లూరుపేట మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికురాలు కె.నాగమ్మ సేవలను గుర్తించి తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, చేతుల మీదుగా నాగమ్మను సత్కరించారు. దీంతో సూళ్లూరుపేట మున్సిపాలిటి సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఇన్ని సంవత్సరాలుగా మమ్మలను ఏ అధికారి మమ్ములను పట్టించు కోలేదని అయితే ఇప్పుడు మా చైర్మెన్ శ్రీమంత్ రెడ్డి, కమిషనర్ చిన్నయ్య, మా సేవలను గుర్తించి జిల్లా అధికారుల దృష్టికి తీసుకు పోవడంతో మాకు ఈ గౌరవం దక్కిందని సంతోషం వ్యక్తం చేశారు.



## ముఖ్యమంత్రి ఆశయ సాధనకు కృషి

(మొదటిపేజీ తరువాయి)

2024ను పూర్వపు కలెక్టర్ షన్మోహన్, ప్రస్తుత ఎస్పీ మణికంఠ చందోలు విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగస్వామ్యులైన జిల్లా, మండలం, గ్రామ స్థాయిలోని అధికారులందరి కృషిని అభినందిస్తున్నానన్నారు. ఎన్నికల తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారని, "దీపం–2" పథకం కింద దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న (బీపీఎల్) ప్రతి కుటుంబానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, ఇప్పటి వరకు 3,17,158 కుటుంబాలు లబ్ధిపొందాయని, ఈ కార్యక్రమానికి ఇప్పటి వరకు ?25.58 కోట్ల ఖర్చు చేశామన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద కొత్త ప్రభుత్వం పెన్షన్ మొత్తాన్ని పెంచిందని, వృద్ధాప్య పెన్షన్ రూ.4,000లకు, వికలాంగులకు రూ.6,000 లకు, మంచానికే పరిమితమైన పక్షవాత వ్యాధిగ్రస్తులకు, తీవ్రమైన కండరాల బలహీనత, ప్రమాద బాధితులకు రూ.15,000లకు పెంచడం జరిగిందని, ఈ పెన్షన్ కార్యక్రమం ద్వారా చిత్తూరు జిల్లాలో 2,66,000 కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితే, దేశం అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో "మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ ఆదేశాలతో ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని, "పల్లె పండుగ" కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా రూ.110 కోట్లతో 1,609 సీసీ రోడ్డు పనులు ప్రారంభించి ఇప్పటి వరకు 1,150 పనులు పూర్తి చేశామన్నారు. 2,108 గోకులం షెడ్లు ఆమోదించబడ్డాయని, వీటి అభివృద్ధి కోసం రూ.50 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. ఈ పథకం ద్వారా పాడి పశువుల ఆరోగ్యం మరియు పాల ఉత్పత్తి మెరుగుపడుతుందని, ఈ కార్యక్రమాలను అమలు చేస్తున్నందుకు ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, ప్రతి సోమవారం జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఇప్పటి వరకు ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా 40,000 ఫిర్యాదులు అందాయని, వీటిని నిర్ణీత గడువులోపు పరిష్కరించడానికి జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందని, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రామ సభలను నిర్వహిస్తున్నామన్నారు. జాతీయ రహదారుల సంస్థ ద్వారా చిత్తూరు – తచ్చూర్ జాతీయ రహదారి పనులు రూ.3,800 కోట్ల ఖర్చుతో జరుగుతున్నాయని, ఈ ప్రాజెక్టును 2025 జూన్ నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. మరో ప్రధాన ప్రాజెక్టు అయిన చెన్నై–బెంగళూరు జాతీయ రహదారి రూ.5,000కోట్ల ఖర్చుతో 2026 మార్చి నాటికి పూర్తి కానున్నదని, ఈ ప్రాజెక్టుల మంజూరుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర జిల్లాల సమగ్ర అభివృద్ధికి ఒక విజన్ డెవలప్‌మెంట్ ప్లాన్‌ను ప్రారంభించారని, ఈ విజన్ డెవలప్మెంట్ ప్లాన్‌ను సాదించేందుకు అధికారులు పనిచేయాలని, తద్వారా చిత్తూరు జిల్లాతో పాటు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని, ప్రజల భాగస్వామ్యం ద్వారా విజయవంతం చేసేందుకు సహకరించాలన్నారు. చిత్తూరుపార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు ఎంపీల్యాడ్ పథకం కింద రూ.5 కోట్ల నిధులు మంజూరు చేశారని కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. చిత్తూరు జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తికి, చిత్తూరు ఎస్పీకి లకు అలాగే చిత్తూరు జిల్లా ప్రజా ప్రతినిధులందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ. భీమారావు, జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్.శ్రీనివాసరావు, చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు,ఎస్.పి మణికంఠ చందోలు,నగర మేయర్ అముద,పూతలపట్టు శాసనసభ్యులు కె.మురళీ మోహన్, జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, డిఎఫ్ఓ భరణి, డిఆర్ఓ కె.మోహన్ కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా రిపబ్లిక్ డే ఉత్సవాలు



**తిరుపతి, మేజర్‌న్యూస్:** టీటీడీ ఎస్‌జిఎస్ హైస్కూల్‌లో హెడ్మాస్టరు చంద్రయ్య అధ్యక్షతన ఘనంగా రిపబ్లిక్ డే ఉత్సవాలు జరిగినాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు,ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ విస్డం క్లబ్ తిరుపతి ప్రెసిడెంట్,రీజనల్ డైరెక్టర్ తహసునిసా బేగం, విశిష్ట అతిదులుగా డాక్టర్ పి వెంకటేశ్వర్లు, డాక్టర్ పి సన్నీ, గౌరవ అతిధులుగా మోహన్ మూర్తి, సాయి లక్ష్మి,లతా,నాదముని, రామ్ గోపాల్ పాల్గొన్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా టిటిఎస్‌జిఎస్ విద్యార్థులకు రెండు రోజులు స్పోర్ట్స్ గేమ్స్ జరిపించి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులని అందించినారు. రిపబ్లిక్ డే సందర్భంగా జరిపిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్కూలుకు రెగ్యులర్గా వచ్చే విద్యార్థులకు బాగా చదివే విద్యార్థులకు కూడా బహుమతులు ప్రశంసలు అందించినారు. రిపబ్లిక్ డే సందర్భంగా రాజ్యాంగ పీఠిక చదివి అందరూ విద్యార్థులు టీచర్స్ అతిథులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో జర్మనీ నుంచి వచ్చిన డాక్టర్ సన్నీ మాట్లాడుతూ భారతీయులు అంటే చాలా నీతి నిజాయితీ మరియు కష్టజీవులుగా ప్రపంచమంతా గుర్తింపు ఉంది అన్నారు. దీనికి కారణం మన రాజ్యాంగము. బాల్యం నుంచే మనము రాజ్యాంగ పీఠికలను విషయాలను తెలుసుకొని మన హక్కులని బాధ్యతలను తెలుసుకొని మనము బాధ్యతగల పౌరులుగా ఎదగాలి అని తెలిపారు.



ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తహసునిసా బేగం మాట్లాడుతూ మన రాజ్యాంగంలో మన కర్తవ్యా లను తెలుసుకొని మనము నిస్వార్థంగా మన కర్తవ్యాన్ని నిర్వర్తించాలి అన్నారు. ఇలా ప్రతి ఒక్కరు చేయడం అన్నది మనకు దేశం పట్ల ఉండే దేశభక్తిని చాటుకోవడం అన్నారు. విలువలని కూడా తెలియపరిచినారు. దానిని పాటించాల్సిన అవసరము చిన్న దశ విద్యార్థి దశ నుంచే మనము అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులందరికీ హెడ్మాస్టర్ చంద్రయ్య శాలువలతో పుష్పగుచ్ఛాలు సమర్పించినారు. ఈ కార్యక్రమంలో టీచర్లు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిజాయితీగా ప్రజలకు సేవలు చేద్దాం: ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** విధి నిర్వహణలో నిజాయితీతో పనిచేసి ప్రజలకు సేవలు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ఉద్యోగి పైన ఉందని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అన్నారు. ఆదివారం తుడా కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉపాధ్యక్షులు పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో చెప్పిన ఐక్యత, సమగ్రత, న్యాయం ఈ మూడింటిని ప్రతి ఉద్యోగి పాటించాలన్నారు. ఉన్నత స్థాయి అధికారి నుండి కింది స్థాయి ఉద్యోగి వరకు అందరూ కలసి కట్టుగా పనిచేయాలని అన్నారు. ప్రతి ఉద్యోగి నిజాయితీగా, నిబద్ధతతో పని చేసి ప్రజలకు న్యాయం చేయాలని అన్నారు. అధికారులు అందరూ రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26వ తేదీని పండుగలా జరుపుకోవాలని, రాజ్యాంగంలో పొందుపరిచిన వాటిని అమలు చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కాగా పెరేడ్ గ్రౌండ్‌లో కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ చేతులు మీదుగా తుడా ఈ.ఈ. రవీంద్ర ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ వెంకట నారాయణ, సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, సి.పి.ఓ. దేవి కుమారి, ఎల్.ఏ.ఓ.మాలతి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## అయ్యపయవారరిపాలెంలో పశు ఆరోగ్య శిబిరం

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని అయ్యవారిపాలెం గ్రామంలో పశు వైద్య



శిబిరం నిర్వహించారు. 120పశువుల కు సాధారణ చికిత్స 28పశువులకు గర్భకోశ పరీక్షలు చేసి 272పశు వులకు, 700గొర్రెలకు డీవార్మింగ్ మందులను తాగించారు. రైతులకు మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం కింద మినీ గోకులాలు, బహు వార్షిక పశుగ్రాసాలు సాగు, పెయ్య దూడల ఉత్పత్తిపై డా.సురేష్ సహాయ సంచాల కులు ప్రాంతీయ పశువైద్య శాల-గూడూరు వాలు అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్ర మంలో అయ్యవారిపెలెం సర్పంచి, కొండాగుంట పశువైద్యులు డాక్టర్ సుదర్శన రావు, పశు వైద్య సహాయకులు రైతు సేవాకేంద్రం మేకనూరు, వెందోడు, పడమట గూడూరు, దివిపాలెం గోపాల మిత్ర వెంకట రమణ పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా టెన్నిస్ అసోసియేషన్ టోర్నమెంట్లో ద్వితీయ స్థానం

**గూడూరు, మేజర్‌న్యూస్:** ఆల్ ఇండియా టెన్నిస్ అసోసియేషన్ (ఐట) ఉమెన్స్ టోర్నమెంట్ లో గూడూరు పట్టణానికి చెందిన దండు లక్ష్మి సిరి రన్నర్‌గా నిలిచింది. ఈనెల 20వ తేదీ నుంచి25 వరకు టోర్నీ నిర్వ హించారు. గురువారం సెమీఫైనల్‌లో మహారాష్ట్ర చెందిన సోనాల్ పాటిల్ (సీడ్2)పై 6-2-6-1పై గెలిచి ఫైనల్స్‌కు చేరింది. శనివారం నిర్వహించిన ఫైనల్స్ లో మహారాష్ట్రకు చెందిన పూజ ఇంగలె (సీడ్1) తో పోటీ పడి 4-6 1-6 ఓటమి



చెందింది. దీంతో కేరళ, కొచ్చి వాసులు అభినందనలు తెలిపారు. ఆల్ ఇండియా టెన్నిస్ టోర్నమెంట్లో గూడూరు చెందిన లక్ష్మీ సిరి తృతీలో ప్రథమ స్థానాన్ని కోల్పోయి, ద్వితీయా స్థానం సాధించడం దేశానికే తలమానకమని పలువురు పేర్కొన్నారు. ప్రతి నెలలో ఏదో ఒక టోర్నమెంట్లో విజయం సాధిస్తూ గూడూరు పేరును దేశంలోనే నిలుపుతుంది. భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలన్నారు. ప్రస్తుతం ఈమె ఆల్ ఇండియా ఉమెన్స్ క్యాటగిరీలో 30, జూనియర్ అండర్-18లో ఇండియా నెంబర్4 ర్యాంకులో కొనసాగుతుంది. అతిచిన్న వయసులో ఇటువంటి విజయాలను కైవసం చేసు కుంటూ గూడూరుకే వన్నె తెస్తుందని పలువురు టెన్నిస్ క్రీడాకారులు ఆకాంక్షించారు. డెహ్రా డూన్‌లో ఫిబ్రవరి 5 నుండి 11 వరకు జరిగే నేషనల్ గేమ్స్‌లో తెలంగాణ రాష్ట్రం తరపున టెన్నిస్ ఆడనుంది.

## సీఐ భాస్కర్‌కు ప్రశంస పత్రం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా విధుల్లో ఉత్తమ ప్రతిభ



కనబరిచిన చిత్తూరు జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఆఫీసులోవిధులు నిర్వర్తిస్తున్న ఎన్.భాస్కర్ సిఐకి జిల్లా కలెక్టర్, ఎస్పి మణికంఠ చందోలు చేతుల మీదుగా మెరిట్ సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ అవార్డు తీసుకున్న సందర్భంగా పలువురు సిఐలు, ఎస్సైలు, ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, శుభాకాంక్షలు తెలిపారు.

## ఉత్తమ సేవలందించిన ఉద్యోగలకు ప్రశంస పత్రాలు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగస్తులకు ప్రశంస పత్రా లు అందించారు. పలమనేరు పురపాలక సంఘ కార్యాలయం నందు టౌన్ ప్లానింగ్ విభాగంలో టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న పి.ఇందిరా, డేటా ఎంట్రీ ఆపరేటర్ పురపాలక సంఘం నందు విధులు నిర్వహిస్తున్న జీవానంద్‌కు ఉత్తమ సేవలు అందించినందుకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు



అందుకున్నారు. వారు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డికి, మున్సిపల్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కుప్పం రూరల్ సీఐకు ప్రశంసాపత్రం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం రూరల్ సీఐ మల్లేశ్ యాదవ్ విధి నిర్వహణలో చేసిన కృషిని గుర్తిస్తూ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రం అందజేసింది. ఆదివారం కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ మణికంఠ చందోలు మల్లేశ్ యాదవ్‌కు



ప్రశంసాపత్రం అంద జేశారు. రూరల్ సర్కిల్ పరిధిలో పలు కేసుల పరిష్కారానికి మల్లేశ్ యాదవ్ విశేష ప్రతిభ కనబరిచారు. మల్లేశ్ యాదవ్ ను పలువురు అభినందించారు.

## ఉత్తమ సేవా పురస్కారాలపై హర్షం.. శుభాకాంక్షలు వెల్లువ





**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** చిట్టమూరు మండల రెవెన్యూ కార్యాల యంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మారుబోయిన ప్రసాద్, ఎల్లశిరి వీఆర్వో ఎర్రమూతి కోటయ్యలకు ఉత్తమ సేవా పురస్కారా లపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం గూడూరులో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించిన ప్రసాద్,కోటయ్యలకు ఉత్తమ సేవా పురస్కారాలు అందజేయడంపై రెవెన్యూ అధికారులు, సిబ్బంది, పలువురు హర్షం వ్యక్తం చేసి,శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యా లయాలు, పాఠశాలలు, సచివాలయాల వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో మనోహర్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించి, అమరవీరుల త్యాగాలను స్మరించు కుని,రాజ్యాంగ విలువల పరిరక్షణ బాధ్యత,గణతంత్ర దినోత్సవ విశిష్టతను గుర్చి వివరించారు. ముందుగా మహాత్మా గాంధీ,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి చిప్పల వెంకటయ్య, ఎంపిటిసిలు, తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంఈఓ బివి కృష్ణయ్య, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని శ్రీశ్రీపరమహంస యోగానంద విద్యాల యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఉదయం



మన జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థినీ విద్యార్థులు మండల మంతా ఎంతో ఉత్సాహంతో మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. విద్యా లయ ప్రిన్సిపాల్ ఆజాద్‌హుస్సేన్, గౌరవ అతిథులు విద్యాలయ వైస్ ప్రిన్సిపల్ పార్దివులు, మేనేజర్ సంజయ్‌కుమార్ విద్యార్థులకు బహు మతులను ప్రధానం చేశారు. నోబెల్ స్కూల్ చైర్మన్ సురేష్‌బాబు జాతీయజెండాను ఎగురవేశారు. రాయల్‌స్కూల్ చైర్మన్ రాఘవన్ ఎగురవేశారు. మండల కార్యాలయంలో తహసీల్దార్ శివయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్లు వంశీ ప్రసాద్ జెండాను ఎగరవేశారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో పార్టీ అధ్యక్షుడు భాష్యం విశ్వనాథనాయుడు, గుంజర్లపల్లి సచివాల యంలో సర్పంచ్ విజయరామరెడ్డి, కెనుమాకలపల్లి సచివాలయంలో సర్పంచ్ జయరాం, రాళ్లబుదుగురు పోలీస్ స్టేషన్‌లో ఎస్సై నరేష్ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని



విద్యాలయంలో ఉపాధ్యా యినీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వాడ వాడల గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న ప్రభుత్వ విద్యా సంస్థలు ప్రభుత్వ కార్యా లయాల్లో ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఘనంగా గణ తంత్ర దినోత్సవ వేడుక లు ఎంపీడీఓ కార్యాల యం మండల విద్యా వన



రుల కేంద్రంలో ఎంఈఓ విజయ్‌కుమార్, మనోజ్ కుమార్, తహసీ ల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగరాజు, విద్యుత్ శాఖ ఏడిఈ కార్యాలయంలో చంద్రబాబు, డైట్ విద్యాసంస్థల్లో డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్, జూనియర్ కళాశాల స్వర్ణలత, సర్కిల్ కార్యాలయంలో సిఐ హనుమంతప్ప, ఎస్సై రాజ్‌కుమార్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్, డిగ్రీ కళాశాలలో విజయిలరెడ్డి, లక్ష్మీనరసింహ విద్యాసంస్థల్లో ధనంజయరెడ్డి, పంచాయతీ కార్యాల యం ఆవరణలో ధనంజయవర్మ, ఇన్చార్జిఈఓఆర్టి నాగరత్నమ్మ జెండా ఎగరేశారు. హెచ్ఎం కేశవులు అధ్యక్షతన పాఠశాల యాజ మాన్య కమిటీ వైస్‌చైర్మన్ సంధ్యారాణి భారతమాత వేషధారణతో రాజ్యాంగ పరిరక్షణకోసం ప్రతి మహిళ ఉగ్రరూప కాళీమాత అవతా రం ఎత్తగలదని ఉద్బోధించారు. గ్రామపెద్దలు సోమసుందరం పిళ్లై, కృష్ణయ్య, సుధాకర్, బాలకృష్ణలు భారతరాజ్యాంగ విశిష్టత వివరిం చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరస్వతి, మాలతి, హరిత, సుబ్రమణ్యం రెడ్డి, బాబు, చిన్నయ చెట్టి,రాములు,తిరుమల రాజు, రంజిత్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోర్టు ఆవరణలో గణతంత్ర దినోత్సవం

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు రెండవ పట్టణంలోని కోర్టు ఆవరణలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని 7వ అదనపు జిల్లా జడ్జి పర్వీన్ సుల్తానా బేగం ఘనంగా నిర్వహించారు.ముందుగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతం ఆలపించారు. 7వ అదనపు జిల్లా జడ్జి పర్వీన్ సుల్తానా బేగం మాట్లాడుతూ భారత రాజ్యాంగం గొప్ప విలువలతో కృడీకరించబడినది. రాజ్యాగ విలువలకు ప్రతి పౌరుడూ గౌరవించి, కట్టుబడి జీవించాలన్నారు. అనంతరం పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు సాంస్కృ తిక కార్యక్రమాలు తిలకించి వారికి బహుమతులు, నగదు ప్రోత్సా హాలను ఆమె కుటుంబ సభ్యులతో కలిసి అందించారు. ఈ కార్యక్రమంలో బార్‌ప్రెసిడెంట్ భాస్కర్ రావు, కార్యదర్శి వసంత్ కుమార్, సీనియర్ న్యాయవాదులు వెంగల్ రెడ్డి, వెంకట కృష్ణయ్య, సాయికుమార్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, విజయ భాస్కర్, పర్వతయ్య, మహబూబ్ భాష, ఉమాశంకర్, ప్రసాద్, మధు ఈదూరు, కోటి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఎంప్లాయ్ ప్రశంస పత్రం అందుకున్న సంజీవ్ కుమార్

**పలమనేరు, మేజర్‌న్యూస్:** గణతంత్ర దినోత్సవం సంద ర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ వారు నిర్దేశించిన లక్ష్యసాధనలో ఉత్తమ ప్రతిభ



కనబరిచినందుకు బెస్ట్‌ఎంప్లాయ్ ప్రశంస పత్రం డిఏటిఎంఓ చిత్తూరు కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా ఏఎంసీ కార్యదర్శి వి.సంజీవకుమార్‌కు ప్రశంస పత్రం అందజేశారు. మార్కెట్ కమిటీ సిబ్బంది సెక్రటరీ సంజీవ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రీసిటీలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**తడ (శ్రీసిటీ,) మేజర్ న్యూస్:** శ్రీసిటీలో ఆదివారం 76 వ గణతంత్ర దినోత్సవాన్ని అత్యంత వేడుకగా నిర్వహించారు. బిజినెస్ సెంటర్ వద్ద శ్రీసిటీ డిప్సి బి.వి.పైడేశ్వరరావు మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేశారు. శ్రీసిటీ సెక్యూరిటీ అధికారి మునిమోహన్ ఆధ్వర్యంలో సెక్యూరిటీ సిబ్బంది ఆకట్టుకునేలా కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా పైడేశ్వరరావు మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు బాధలను స్మరించుకోవడం పాటు, ప్రతి ఒక్కరు రాజ్యాంగ సూత్రాలకు కట్టుబడి మెలగాలని పిలుపునిచ్చారు. ఈ ప్రాంత అభివృద్ధి, ఉపాధి కల్పనలో శ్రీసిటీ యాజమాన్య కృషిని ప్రశంసించిన ఆయన, ప్రత్యేకించి శాంతిభద్రతల విషయంలో కీలక పాత్ర పోషిస్తున్న శ్రీసిటీ సెక్యూరిటీ బృందాన్ని అభినందించారు. ఈ ప్రాంతం అత్యంత 'సురక్షితమైన' ప్రదేశంగా మార్చడంలో అందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంబరాల్లో భాగంగా శ్రీసిటీ పరిసర గ్రామాలైన ఆరూరు, అప్పయ్యపాలెం, మల్లవారిపాలెం వెస్ట్ గ్రామాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులు, పిల్లల కోలాటం, కరగాట నృత్యాలు, కర్ర సాము ప్రదర్శన, చిన్నారి లీనా భరతనాట్యం ఎంతగానో అలరించాయి.



శ్రీసిటీ సెక్యూరిటీ హెడ్ రమేష్, వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి. రమేష్ కుమార్ కార్యక్రమాలను పర్యవేక్షించారు. శ్రీసిటీ ఉద్యోగులతో పాటు వివిధ పరిశ్రమల ఉన్నతాధికారులు, ఉద్యోగులు, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు, చిన్నారులు పాల్గొన్నారు. ఇంకా శ్రీసిటీ పరిసరాల్లోని సెజ్ డెవలప్మెంట్ కమిషనర్ కార్యాలయం, క్రియా యూనివర్సిటీ, ఐఐఐటీ, చిన్మయ విద్యాలయం, ప్రభుత్వ పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీసిటీ ఫౌండేషన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంలో పాఠశాలలకు సహకరించడంతో పాటు విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేశారు.



## మహిళల అభ్యున్నతికి తోడ్పాటున అందిస్తున్న కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్యే పులివర్తి నాని

– రామచంద్రాపురం మండలం కుప్పం బాదూర్ గ్రామానికి చెందిన డ్వాక్రా మహిళకు వాణి కి ఉన్నతి పథకం ద్వారా వచ్చిన ఆటోను అందించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

**రామచంద్రాపురం, మేజర్‌న్యూస్:** మహిళల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం తోడ్పాటును అందిస్తుందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. అందులో భాగంగానే ఈ ఉన్నతి పథకం ద్వారా కుప్పం బాదూరు గ్రామానికి చెందిన డ్వాక్రా మహిళ పి.వాణికి ప్రభుత్వం నూతన ఆటోను మంజూరు చేసింది. ఉన్నతి స్కీం ద్వారా 0 వడ్డీతో 3.50 లక్షల రూపాయలు గల నూతన ఆటోను ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రభుత్వం మంజూరు చేసిన ఆటోను స్వయంగా నడిపిన అనంతరం డ్వాక్రా మహిళ వాణికి ఆటోకు సంబంధించిన పత్రాలు, తాళాలు అందించిన ఎమ్మెల్యే పులివర్తి నాని అందించారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘాల ఏపీఓ, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, మధు, మాజీ ఎంపీపీ కేసులు నాయుడు, సురేంద్ర నాయుడు, ముని రామిరెడ్డి, కోటేశ్వర్ రెడ్డి, కోర హరి ప్రసాద్ నాయుడు, రావిళ్ళ గిరిబాబు, మురళీమోహన్ నాయుడు, ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పులివర్తి నాని

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌తో కలిసి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుతో కలిసి జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం జాతీయ గీతాలాపన చేసి గౌరవ వందనం సమర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని గ్రౌండ్ లో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాలు, వివిధ శాఖల ఎగ్జిబిషన్ స్టాల్లన్ను, డాగ్ స్క్వాడ్ విన్యాసాలను తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగ ఫలితమే ఈ వేడుకలకు కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## భక్తుల సౌకర్యాలు దగ్గరుండి పరివేక్షించిన ఈఓ

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం, భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి బోయకొండ గంగమ్మ దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. ఇటు ఆంధ్రదేశ్ అటు కర్ణాటక,తమిళనాడు నుండి భక్తులు అధికంగా వచ్చారు. భక్తులు ఉదయం నుండి క్యూలైన్లలో అమ్మవారి మొక్కులు తీర్చుకోవడానికి బారులు తీరారు. ప్రధాన అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి, ఉపకమిషనర్ ఏకాంబరం ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఉచిత ప్రసాదాల వద్ద తోపులాటలు లేకుండా అందరూ క్యూలైన్లో వెళ్ళి ప్రసాదాలు తీసుకొనే విధముగా సిబ్బందిని ఆదేశించారు. జంతువుల తలల వేలం పాటవద్ద గల భక్తులతో చర్చించి, వేలం పాట సవ్యంగా జరుగుతున్నదా లేదా అనేవిషయాలపై, సిబ్బంది భక్తులతో మాట్లాడుతున్న తీరుపై భక్తులను అడిగి తెలుసుకున్నారు. కళ్యాణ కట్ట వద్ద తలనీలాలు సమర్పించే భక్తులకు టికెట్లు ద్వారానే తలనీలాలు సమర్పించాలని, ఎవరికీ అధనంగా పైకం చెల్లించవద్దని భక్తులకు తెలియజేశారు. కళ్యాణ కట్ట లో ఎవరైనాసిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు కార్యాలయం దృష్టికి వస్తే ఖచ్చితమైన



చర్యలు ఉంటాయని కళ్యాణ కట్ట సిబ్బందిని హెచ్చరించారు. అనునిత్యం సమాచార కేంద్రం నుండి ఆలయ ప్రాంగణంలో జేబుదొంగలున్నారని, తమ విలువైన వస్తువులు జాగ్రత్తగా చూసుకోవాలని భక్తులకు హెచ్చరికలు చేశారు. ఎవరికైనా ఏదైనా అసౌకర్యం కలిగినా, ఎవరైనా పిల్లలు తప్పిపోయినా పరిపాలనా కార్యాలయం ఎదురుగా గల సమాచార కేంద్రంలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సూపరింటెండెంట్ రామానాథం, సుధాకర్ రెడ్డి, మణి తదితరులు ఉన్నారు.

## మోటారు వాహన తనిఖీ అధికారి చంద్రశేఖర్కు ఉత్తమ అవార్డు

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** పుత్తూరు మోటార్ వాహన తనిఖీ అధికారి చంద్రశేఖర్కు ఉత్తమ అవార్డు వరించింది.ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవాల సందర్భంగా తిరుపతిలో జరిగిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును మోటారు వాహన తనిఖీ అధికారి చంద్రశేఖర్ అందుకున్నారు.



విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన నేపథ్యంలో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు సమక్షంలో కలెక్టర్ కలెక్టర్ వెంకటేశ్వర్ పుత్తూరు మోటారు వాహన తనిఖీ అధికారి చంద్రశేఖర్‌కు ప్రశంస పత్రం అందించారు. ముఖ్యంగా రహదారి భద్రత కార్యక్రమాలను నిర్వహించడంలోనూ,స్కూలు బస్సుల డ్రైవర్లకు రహదారి భద్రతలో శిక్షణ ఇవ్వడంలోనూ,విద్యార్థులకు రహదారి భద్రత గురించి అవగాహన కల్పించడంలో ఆయన కనపరచిన ప్రతిభ కనబరిచారు.



## చిరంజీవిరెడ్డికి ఉత్తమ సీఈఓ పురస్కారం

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం తంగేళ్లపాళెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ముఖ్య కార్యనిర్వహణాధికారి చిరంజీవిరెడ్డికి ఉత్తమ సీఈవో పురస్కారం లభించింది. తిరుపతిలో ఆదివారం జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టరు డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఈయనకు ఈ పురస్కారం అందజేశారు. చిరంజీవిరెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు చేసిన సేవలు గుర్తించి ఈ ఉత్తమ పురస్కారం అందించారు. ఉత్తమ సీఈవో పురస్కారం అందుకున్న చిరంజీవిరెడ్డిని పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలియచేశారు.

### ఉత్తమ విశిష్ట సేవ పురస్కారం అందుకున్న ఎంపీడీవో విజయ్ కుమార్

**తడ, మేజర్‌న్యూస్:** అంగరంగ వైభవంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను తిరుపతి పోలీస్ పెరేడ్ మైదానంలో పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పాల్గొన్నారు గణతంత్ర దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన వివిధ శాఖల అధికారులకు ప్రశంసా పత్రాలు కలెక్టర్ అందజేశారు. అందులో భాగంగా తడ మండలం ఎంపీడీఓ విజయ్ కుమార్ కు ఉత్తమ ఎంపీడీవోగా విశిష్ట సేవా పురస్కారం అందుకున్నారు. మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా చర్యలు తీసుకుంటూ ఉత్తమ ప్రతిభ కనబరిచారు. గ్రామాల్లో ఏ సమస్య వచ్చినా ప్రజలు వారి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ఎంపీడీవో విజయ్ కుమార్ సమస్యలు పరిష్కరించే విధంగా చరలు చేపడుతున్నారు. ప్రతిభా పురస్కారం అందుకున్న సందర్భంగా మండల అధికారులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## 76వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న నగర మేయర్ డాక్టర్ శిరీష

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని వినాయక సాగర్ పార్కు నందు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నగర మేయర్ డాక్టర్ శిరీష పాల్గొని 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి, త్రివర్ణ పతాకావిష్కరణ చేశారు.



అనంతరం 27 వ డివిజన్ వార్డు సచివాలయంలో సచివాలయ కార్యదర్శులు ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవం వేడుకల్లో పాల్గొని పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని, ఎందరో త్యాగమూర్తులు పోరాటంతో భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని, ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం భారతదేశం ఆ రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు ఇవాళ గణతంత్ర దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగరంలో పాటు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, సాంబశివారెడ్డి, బాలాజీ నాయుడు, కృష్ణంరాజు, శాంతి, సుజాత, రమేష్ యాదవ్, నరసింహయ్య, బాషా సచివాల సిబ్బంది గోపాలకృష్ణ, పల్లవి, వాసు హరిత, వాణి తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిభకు పురస్కారం, అవార్డు ప్రదానం

**తడ, మేజర్‌న్యూస్:** ఫ్లెమింగో ఫెస్టివల్ ను విజయవంతంగా నిర్వహించినందుకు ఎంపీడీవో విజయ్ కుమార్ కు మరియు పేదలకు ఇళ్ళు నిర్మాణంలో ముందుండి నిర్మించినందుకు అభివృద్ధి పనులు చేసినందుకు, తడ మండల ఎంపీడీవో విజయ్ కుమార్ హౌసింగ్ ఏఈ సత్యనారాయణకు ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. తిరుపతిలో ఆదివారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఎస్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని ఉత్తమ అధికారులుగా అవార్డు అందుకున్నారు. విధి నిర్వహణలో చిత్తశుద్ధి అంకితభావంతో పనిచేసి అవార్డు అందుకున్న ఎంపీడీవో ఎన్ విజయకుమార్, హౌసింగ్ ఏఈ సత్యనారాయణ కు సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ విప్ థామస్‌కు అభినందనలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ విప్ గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వివిఎం థామస్ కు దేవలంపేట సోక్రటీస్ కరస్పాండెంట్ గుణశేఖర్ అభినందనలు తెలిపారు. ఆదివారం చిత్తూరులో నూతన క్యాంప్ ఆఫీస్ ఎమ్మెల్యే థామస్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గుణశేఖర్ ఎమ్మెల్యేను కలిసి అభినందనలు తెలిపారు.



# టీటీడీ వైకుంఠ ద్వార దర్శన ఏర్పాట్లపై 96% భక్తుల సంతృప్తి



**– గణతంత్ర వేడుకల్లో అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి**

**తిరుమల, మేజర్‌న్యూస్:** భక్తులనుండి టిటిడి అమలు చేస్తున్న వివిధ ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు ఫీడ్బ్యాక్ సిస్టం ద్వారా శ్రీవారి సేవకుల సహాయంతో అభిప్రాయ సేకరణ చేస్తూ వారికి మరింత సౌకర్యవంతమైన దర్శనం, ఇతర వసతులు పారదర్శకంగా కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి అన్నారు. తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనం ప్రాంగణంలో ఆదివారం ఉదయం 76వ గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న అదనపు ఈవో జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ, పంద్రాగస్టు తరువాత భారత రాజ్యాంగం రూపొందించబడిన ప్రత్యేకమైన రోజుకు గుర్తుగా గణతంత్ర దినోత్సవం ప్రతి ఏటా గంగా మనం నిర్వహించుకుంటున్నాం అని అన్నారు. ప్రపంచం నలుమూలల నుండి శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తులకు టీటీడీ ఉద్యోగులు సమిష్టి కృషితో పని చేసి మరింత మెరుగైన సేవలందించాలని పిలుపునిచ్చారు. గత ఏడాది అక్టోబరులో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు దిగ్విజయంగా నిర్వహించామన్నారు. భక్తుల సౌకర్యార్థం అన్నప్రసాదాలు, క్యూలైన్ల నిర్వహణ మార్పులు చేశామన్నారు. భక్తులకు మరింత నాణ్యమైన అన్నప్రసాదాలు అందించేందుకు అత్యాధునిక యంత్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జనవరి 10 నుండి 19వ తేదీ వరకు 6.80 లక్షల మంది భక్తులు వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తాము ఫీడ్ బ్యాక్ సిస్టమ్ ద్వారా భక్తుల నుండి సేకరించిన అభిప్రాయాల్లో దాదాపు 96 శాతం మంది భక్తులు వైకుంఠ ద్వార దర్శన ఏర్పాట్లు చాలా బాగున్నాయని తెలపడం జరిగిందన్నారు. తిరుమలలో వసతి గదుల కేటాయింపులో ఉన్న సమస్యలు పరిష్కరించి, మరి కొన్ని కాటేజిలో మరమ్మతులు త్వరగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. తిరుమలలో అన్నదానం, పారిశుద్ధ్యం, విద్యుత్ శాఖ, ఉద్యానవన శాఖ వంటి విభాగాలు బాగా పని చేస్తున్నాయని, సమిష్టి కృషితో అన్ని విభాగాలలో వంద శాతం మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. టీటీడీ ఐటి విభాగాన్ని బలోపేతం చేసేలా చర్యలు తీసుకొని భక్తులకు సులభతరంగా సేవలు అందిస్తామన్నారు. టీటీడీ ఇటీవల ప్రవేశపెట్టిన ఈ హుండీ విధానం మంచి ఫలితాలు ఇస్తున్నదన్నారు. తిరుమలలో పలుచోట్ల ఏర్పాటు చేసిన కియోస్క్ లలో యుపిఐ ద్వారా భక్తులు సులభతరంగా విరాళాలు అందిస్తున్నారని చెప్పారు. అనునిత్యం తిరుమలకు విచ్చేసే కోట్లాదిమంది భక్తులకు కొన్ని సమయాల్లో అందిస్తున్న సౌకర్యాలలో చిన్నపాటి సమస్యలు వస్తుంటాయన్నారు. అట్లాంటి వాటిని కూడా అధిగమించి భక్తులకు సౌకర్యవంతమైన సేవలు కల్పించడంలో టీటీడీ అహర్నిశలు కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఇ సత్యనారాయణ, విజివోలు రాంకుమార్, సురేంద్ర అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# రూఫ్ టాప్ సోలార్‌కు ప్రాధాన్యం : సీఎండీ

**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఎస్పిడిసిఎల్)లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయపతాకా విష్కరణ అనంతరం సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు మాట్లాడుతూ.. ఎంతో మంది అమరవీరుల త్యాగాల ఫలితంగా నేడు మనం గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోగలుగుతున్నామని అన్నారు. వినియోగదారులకు సంస్థ ఉద్యోగులు సమిష్టి కృషితో అందించిన అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా సంస్థ ఇటీవల జాతీయ స్థాయి అవార్డులను అందుకోవడం గొప్ప విషయమన్నారు. సంస్థ పరిధిలో పిఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం కింద ఇప్పటివరకు 2,049 సర్వీసులకు సంబంధించి పనులు పూర్తయ్యాయని, తద్వారా 7,454 కిలోవాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పత్తి అవుతోందని తెలిపారు. తిరుపతి సర్కిల్ పరిధిలోని నారావారిపల్లెలో ప్రయోగాత్మకంగా 25 సర్వీసులకు రూఫ్టాప్ సోలార్ సిస్టమ్ ఏర్పాటు పనులు పూర్తయ్యాయని, నారావారిపల్లెతోపాటు రంగంపేట, చిన్న రామాపురం, కందుల వారిపల్లె పంచాయితీల్లో 2,330 సర్వీసులకు గానూ సోలార్ ఫీజబిలిటీ వున్న 2050 సర్వీసులకు సోలార్ రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్ ను ఏర్పాటు చేసేందుకు, కుప్పం పరిధిలో నడిమూరు గ్రామంలోని 103 సర్వీసులకు రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలను రూపొందించడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా 50,312 గృహాలకు 6,503 ఎస్సీ విద్యుత్తు వినియోగదారులకు, 986 ఎస్టీ విద్యుత్తు వినియోగదారులకు, 755 ప్రభుత్వ భవనాలపై రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎపిఎస్ పిడిసిఎల్ పరిధిలో మొట్టమొదటిసారిగా సబ్-స్టేషన్లకు బ్యాటరీతో కూడిన, బ్యాటరీ లేకుండా ఫోర్ ఇన్ వన్ డిసి సిస్టమ్ ఏర్పాటు చేసి, దానికి పేటెంటుకు దరఖాస్తు చేశామన్నారు. సంస్థ పరిధిలో మొట్టమొదటిసారిగా టైమ్ బౌండ్ యాక్టివిటీస్ ను



ప్రవేశపెట్టడం, సింగిల్ ఫేజ్ మీటరింగ్ క్యూబికల్స్ ఏర్పాటు చేయడం, సిటీ, హెచ్ టి స్మార్ట్ మీటర్లకు రిమోట్ పద్ధతిలో డిస్కనెక్షన్, రీకనెక్షన్ సదుపాయం ఏర్పాటు చేసి వాటికి పేటెంటును కూడా పొందినట్లు తెలిపారు. 100 కెవిఎ సామర్థ్యం కలిగిన ఎనర్జీ ఎఫిషియెంట్ రోబోస్ట్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్ను మొట్టమొదటగా తిరుపతిలోని మంగళంలో ఏర్పాటు చేశామన్నారు. సంస్థ పరిధిలోని 11.95 లక్షల మంది రైతులకు పగటిపూట 9 గంటల నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్నామన్నారు. వినియోగదారులు టోల్-ఫ్రీ నంబర్లు 1912 లేదా 18004255333కు కాల్ చేయడం ద్వారా విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవచ్చని సూచించారు. తిరుపతి సర్కిల్ తో పాటు, కడప టౌన్ డివిజన్లో క్యూఆర్ కోడ్ విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. తద్వారా వినియోగదారులు ఫోన్ పే, గూగుల్ పే, పేటిఎమ్ ద్వారా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి విద్యుత్తు బిల్లులను సులభంగా చెల్లించేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన నృత్య ప్రదర్శనలు విశేషంగా అకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు పి. అయూబ్ ఖాన్, వై. లక్ష్మీ నరసయ్య, చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణాదేవి, డి.ఎస్. వరకుమార్, కెఆర్ఎస్ ధర్మజ్ఞాని, పి. హెచ్. జానకిరామ్, కె. ఆదిశేషయ్య, ఆర్. పద్మ, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ జనార్ధన్ నాయుడు, సిజిఆర్ఎఫ్ చైర్ పర్సన్ వి. శ్రీనివాస ఆంజనేయమూర్తి, జాయింట్ సెక్రటరీ యం. గోపాల కృష్ణ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు..



## విజయం విద్యాసంస్థలలో
# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**– విజయ విద్యా సంస్థల అధినేత తేజో మూర్తి**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నగరంలోని నందుగల విజయం విద్యాసంస్థలలో 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు విజయం విద్యాసంస్థల అధినేత తేజో మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విజయం విద్యాసంస్థల అధినేత తేజో మూర్తి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎం. శైలజామూర్తి జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, వారి ప్రతిభను దేశం పట్ల ప్రేమను ప్రదర్శించే వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా జీన్ విద్యాసంస్థల అధినేత తేజో మూర్తి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు దేశభక్తిని కలిగి ఉండాలని, స్వతంత్ర పోరాటంలో అసువులు బాసిన సమరయోధులను స్ఫూర్తిగా తీసుకుని, బావి భారత పౌరులుగా సత్ప్రవర్తనతో మెలగాలని తెలిపారు. అనంతరం డైరెక్టర్ శైలజ మూర్తి ప్రసంగిస్తూ బాధ్యతాయుతమైన పౌరులను తీర్చిదిద్దడంలో విద్య ప్రధాన భూమిక పోషిస్తుందని, ఉన్నత విద్యతోపాటు విద్యార్థులకు ఉన్నత ఆశయాలు అవసరమని, దేశ సమగ్ర అభివృద్ధికి విద్యార్థులందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయం విద్యాసంస్థల అధ్యాపకులు, విద్యార్థులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పెనుమూరులో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ ఎంపీడీఓ నీలకంఠేశ్వర్ రెడ్డి, తహసిల్దార్ కార్యాలయంలో శ్రావణ్ కుమార్, విద్యుత్ కార్యాలయంలో తులసి ప్రసాద్, పెనుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు యామిని, వెలుగు కార్యాలయంలో ఏపీవో చిరంజీవి, లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారంతా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి మహేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ప్రభు కిరణ్, రెవెన్యూ అధికారులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# సూర్య ఎఫెక్ట్... / జర్నలిస్టు, అతని కుటుంబ సభ్యులపై దాడి

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** రైతులను గ్రామస్థాయిలో 15-20 మంది సభ్యులు సమూహంగా సమీకరించి సంఘాలను సముచితమైన రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఏర్పాటు చేయడమైనది. మెరుగైన ఉత్పాదకత కోసం, వ్యవసాయ ఉత్తమ పద్ధతుల ద్వారా రైతు సామర్థ్యాన్ని బలోపేతం చేయడం వంటి కార్యాక్రమాలు చేయడం వంటి ప్రధాన పాత్ర పోషిస్తాయి. ఎఫ్‌పిఓల ఏర్పాటు, అభివృద్ధిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వారి ఏజెన్సీలు చురుకుగా ప్రోత్సహిస్తాయి, మద్దతు ఇస్తాయి, వ్యవసాయ రంగ ఏజెన్సీలలో వివిధ కేంద్ర-ప్రాయోజిత, రాష్ట్ర నిధుల పథకాల నుండి ఆర్థిక వనరులను ఉపయోగిస్తాయి. పౌర సమాజ సంస్థలు, పరిశోధన సంస్థలు, కన్సల్టెంట్‌లు, ప్రైవేట్ రంగ ఆటగాళ్లు, బలమైన, ఆచరణీయమైన ఉత్పత్తిదారు యాజమాన్యంలోని ఎఫ్.పి.ఓల అభివృద్ధికి దోహదపడే ఏదైనా ఇతర సంస్థను కలిగి ఉన్న సంబంధిత ప్రమోటర్ బాడీ ద్వారా భాగస్వాముల కూటమిని సృష్టించడం ద్వారా ఈ లక్ష్యం సాధించబడుతుంది. ఆర్‌ఐలను ఎంచుకునే పద్ధతి, బడ్జెట్‌లు, రిజిస్ట్రేషన్ ప్రక్రియలతో సహా ఎఫ్‌పిఓల ప్రమోషన్ కోసం వివరణాత్మక మార్గదర్శకాలు ఈ పాలసీకి జోడించబడ్డాయి. ఇవి ఎఫ్‌పిఓ ప్రమోషన్‌లో నిమగ్నమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఏజెన్సీలకు మార్గనిర్దేశం చేయడానికి, ఎఫ్‌పిఓలను నిర్మించే దృష్టిని సాధించడానికి వివరణాత్మక రోడ్‌మ్యాప్‌ను అందించడానికి ఉద్దేశించబడ్డాయి, ప్రత్యేకించి కేంద్ర పథకాల కింద నిధులు ఎఫ్‌పిఓలను ప్రోత్సహించడానికి ఉపయోగించబడుతున్నాయి. అయినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వాలు ఎఫ్‌పిఓలను ఉపయోగిస్తున్నట్లయితే వారి స్వంత స్వతంత్ర మార్గదర్శకాలను అభివృద్ధి చేయడానికి స్వేచ్ఛగా ఉన్నాయి. దీని కోసం రాష్ట్ర బడ్జెట్ నిధులు కూడాకేటాయించినది. ఇదిలా ఉండగా చౌడేపల్లి మండలంలో ఎఫ్‌పిఓలు మొత్తం 146 గ్రూపులు ఉన్నాయి. అందులో బ్యాంకు లింకేజి, ఎఫ్‌పిఓలలో సుమారు 60 గ్రూపులకు లోన్లు మంజూరు చేశారు. అందులో 15 గ్రూపులు మాత్రం మొండి బకాయిలు బాకీ పడ్డాయి. అందులో చారాల గ్రామపంచాయతీలో సుమారు 8 గ్రూపులు ఉన్నాయి. అందులో శ్రీవెంకటేశ్వరా రైతు ఉత్పత్తి దారుల సంఘంలో నిధులు గోల్ మాల్ అయ్యాయి. ఈ నిధులు గోల్‌మాల్ పై ఆర్ఐ లు ఎన్నిసార్లు గ్రూపు సభ్యుల చుట్టూతిరిగిననూ ఎవరూ పట్టించుకోక పోగా బ్యాంకువారు గ్రూపు సభ్యుల అకౌంట్లు కూడా సీజ్ చేయడమైనది. ఇటువంటి ఆర్థిక నేరగాళ్ళ వలన గ్రామంలో ఎన్నో సమస్యలు పుట్టుకొస్తున్నాయి. అంతే కాకుండా గ్రూపు సభ్యులను అందరినీ మోసం చేసిన మొదటి గ్రూపులీడర్ పై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని ప్రజలు చర్చించుకుంటున్నారు. అంతే కాకుండా వెంటనే ఉన్నతాధికారులు ఆడిట్ నిర్వహించాలని, ప్రజలు కోరుచున్నారు. ఈ వార్త నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమైనదని, ఆదివారం ఓ నకిలీ సర్పంచ్, మరి కొందరు వ్యక్తులు, మహిళలు జర్నలిస్టు పై, అతని కుటుంబ సభ్యులపై దాడి చేశారు. ఈ విషయం పైన జర్నలిస్టు చౌడేపల్లి పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.






## రొంపిచెర్లలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కిరణ్ కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, ఎంఆర్సీ కార్యాలయంలో ఎంఈఓ ఇందిరా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ దినేష్ కుమార్ నాయక్, బొమ్మయ్య గారి పల్లి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు హైమావతి, రొంపిచెర్ల బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, లక్ష్మీదేవి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సరళ, కస్తూరిబా గురుకుల పాఠశాలలో ప్రత్యేక అధికారిని సుజాత, రొంపిచెర్ల తెలుగు ప్రాథమిక పాఠశాలలో దివ్యాంగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఇర్షాద్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా రొంపిచెర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు సత్యం రెడ్డి, శేఖర్ రెడ్డి, మండల ఆరోగ్య విద్యాధికారిని రాజేశ్వరి, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జడ్పిటిసికి ఘన నివాళులర్పించిన ఎంపీ దగ్గుమళ్ళ

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఇటీవల అనారోగ్యంతో మృత్యువాత పడ్డ మాజీ జడ్.పి.టి.సి, టిడిపి చిత్తూరు పార్లమెంటు జిల్లా ఉపాధ్యక్షుడు స్వర్గీయ వెంకటేష్ సం తాప సభలో పాల్గొన్న ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు వెంకటేష్ చిత్రపటానికి పుష్పాలు సమర్పించి, ఘన నివాళు లర్పించారు. అనంతరం ఆయన వెంకటేష్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వంతో పాటు తెలుగు దేశం పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.



## శ్రీకాళహస్తి పట్టణం వన్‌టౌన్ సిఐకి ప్రశంసా పత్రం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి గోపికి గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్. తిరు పతి జిల్లా ఎస్పీలు ద్వారా ఉత్తమ ప్రశంస పత్రం అవార్డు అందుకోవడం జరిగింది. ఒకటో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి గోపి బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి శ్రీకాళహస్తి పట్టణంలో అనేక మార్పులు చేయడం జరిగింది.

## ఉత్తమ ఏపీఓగా మురుగేషన్



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలో ఉపాధి హామీ పథకంలో సాధించిన ప్రగతికి గాను పెద్ద పంజాణి మండల ఉపాధి హామీ ఏపీవో మురుగేషన్ ప్రశంసా పత్రానందుకున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ ద్వారా ఉత్తమ ప్రశంసాపత్రాన్ని పెద్దపంజాణి ఏపీవో మురుగేషన్ అందుకున్నందుకు గాను, ఏపీఓను అధికారులు ప్రజాప్రతినిధులు అభినందించారు.

## ది బెస్ట్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా స్టార్ కృష్ణ



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు తిరుపతి జిల్లా పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ కార్యాలయం పైన డిపీటీవో నరసింహులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మంగళం డిపోలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్‌గా పనిచేయుచున్న ఎపిపిటి.డి. బహుజన ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అంబేద్కర్ స్టార్ కృష్ణ కి తిరుపతి జిల్లా పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ నరసింహులు చేతుల మీదుగా ది బెస్ట్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అవార్డ్ ఇచ్చారు. ఈ సందర్భంగా స్టార్ కృష్ణ మాట్లాడుతూ తన విధినిర్వహణలో భాగంగా తన పైఅధికారుల సూచనలను, ఆదేశాలను తూ.చ. తప్పకుండా పాటిస్తానన్నారు. ఈ రావడానికి సహకరించిన డి.ఎం.కె, సిఐకె అవార్డ్ అందజేసిన ఆర్.ఎం. నరసింహులుకి స్టార్ కృష్ణ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఎస్. ఆ వర్మ, అన్ని అసోసియేషన్ ల నాయకులు, ఆర్.ఎం.ఆఫీస్ స్టాఫ్. కింద స్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుడుకి నిత్యావసర సరుకులు అందజేత



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల గ్రామపంచాయతీ లోని శ్రీరాములుగుడి వీధికి వికలాంగుడు ఎస్. హకీం బాషా కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని దివ్యాంగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఇర్షాద్ అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు నిత్యవసర సరుకులు అయిన బియ్యం, కూరగాయలు, పప్పు దినుసులను అందజేశారు. అలాగే ప్రభుత్వం నుంచి మంచానికే పరిమితమైన వారికి ఇచ్చే రూ.15 వేల పెన్షన్ ప్రభుత్వం అందజేసేలా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు. పెన్షన్ రూ.15 వేలు వచ్చేలా తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అంజద్ ఖాన్, కరీముల్లా, రఫీ, హయ్యద్ బాషా, రామ్మూర్తి, దివ్యాంగుల సంఘం ప్రధాన కార్యదర్శి మహమ్మదలీ, దివ్యాంగుల సంఘం సభ్యులు దిలీప్, ఆనందరాజు, అబ్దుల్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నగరంలోని స్థానిక కొంగారెడ్డి పల్లి నందుగల ది చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు నందు ఆదివారం డిసిసిబి బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి మనోహర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు పురోభివృద్ధికి తోడ్పాటునందిస్తున్న సిబ్బందికి ఖాతాదారు లందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో బ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజర్ కె వెంకటా చలపతి, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ యం. సురేష్ బాబు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

### తడ ప్రభుత్వ కార్యాలయాల్లో...



**తడ, మేజర్‌న్యూస్:** మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ శరత్ బాబు,జాతీయ జెండాను ఎగరవేసి వందన సమర్పణ చేశారు.అలాగే మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు కె.రఘు రెడ్డి, ఎంపీడీవో ఎం విజయ్ కుమార్, తడ పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై కే కొండవ నాయుడు, మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద ఎంఈఓ మల్లికార్జునరావు, జాతీయ జెండాను ఎగరవేసి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా వారు స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖ ప్రభుత్వ ఉద్యోగులు విద్యార్థులు పాల్గొన్నారు.

### నారాయణ పాఠశాలలో ....



**శ్రీకాళహస్తిఅర్బన్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని నారాయణ పాఠశాలలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడు కలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. విద్యార్థులు వివిధ రకాల స్వతంత్ర సమరయోధుల వేషధారణలు ప్రదర్శించడం జరిగింది. విద్యార్థులు భారత రాజ్యాంగం గురించి వివిధ రకాల ఉపన్యాసాలను ఇవ్వడం జరిగింది. నృత్య ప్రదర్శనలు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. వాటిలో గెలుపొందిన వారికి బహుమతులు పాఠశాల ప్రిన్సిపల్ ఈశ్వరయ్య అందజేశారు. ఈ కార్యక్రమానికి నారాయణ విద్యాసంస్థల ఏజిఎం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీడీవో కార్యాలయంలో ...



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** మండల పరిషత్ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం ఎదుట త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా జాతీయ నాయకుల చిత్రపటాలకు పూజలు నిర్వహించి అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేసి ,జెండా వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలాజీ, ఎంపీపీ రెడ్డప్ప, జడ్పిటిసి సుష్మా, ఎంఈఓ లు, మండల పరిషత్ కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

### కోట ఎస్సై ఆధ్వర్యంలో ...



**కోట, మేజర్ న్యూస్ :** కోట పోలీస్ స్టేషన్ నందు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో కోట ఎస్సై పవన్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన చిన్నపిల్లలకు ఆయనే స్వయంగా కేక్ తినిపించి వాళ్ళతో కొంత సమయాన్ని గడిపారు.

### శాంతిపురంలో...



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** స్థానిక మండల పరిధి లోని నోబుల్ స్కూల్ నందు 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.గణతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థుల చే భారతదేశ చిత్రపటంగా ఏర్పడి అబ్బురపరిచారు .జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థినీ విద్యార్థులు మార్చి ఫాస్ట్ నిర్వహించారు. అనంతరం నోబెల్ స్కూల్ కరస్పాండెంట్ సురేష్ మాట్లాడుతూ విద్యార్థులకు మనకు స్వాతంత్ర్యం తీసుకురావడానికి పోరాడినటువంటి మహాత్మ గాంధీజీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ మరియు గొప్ప నాయకుల గురించి తెలియజేశారు. తర్వాత విద్యాలయంలో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో విద్యార్థులు భారతదేశానికి సంబంధించిన గొప్ప గొప్ప నాయకుల వేషధారణతో విచ్చేసి అభినయం నృత్య ప్రదర్శనలు చేయడం జరిగింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు మరియు అందరికీ చాక్లెట్స్ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నాగలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

### జెండా ఆవిష్కరించిన - ఎంపీపీ



**రేణిగుంట, మేజర్‌న్యూస్ :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల ఎంపీపీ అత్తుల హరిప్రసాద్ రెడ్డి హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వం పాఠశాల విద్యార్థులు ఎంపీడీవో విష్ణు చిరంజీవి నాయుడు, ఏఓ అధికారి పిచ్చి రెడ్డి, సిబ్బంది వాసు, హర్ష, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

### కుప్పం నారాయణ పాఠశాలలో



**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణం లోని గుడు పల్లి రోడ్డులో ఉన్న నారాయణ పాఠశాల లో ప్రిన్సిపల్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ఏజిఎం బాలకృష్ణ, ఏ ఓ నరేష్, ఎడి ప్రదీప్, ఈ ఛాంప్స్ వైస్ ప్రిన్సిపాల్, ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న ముని సుందరం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం పంచాయతీ చెందిన ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ముని సుందరం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్, ప్రొహిబిషన్, ఎక్సైజ్ కమిషనర్. మంగళగిరి విజయవాడ నందు చిత్తూరు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ నందు అందుకున్నారు. ఈ అవార్డు రావడం పై హర్షం వ్యక్తం చేశారు.

## సురేంద్రనాథ్‌కు ఉత్తమ ఎంపీడీఓ పురస్కారం



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సురేంద్రనాథ్ కు ఉత్తమ ఎంపీడీవో పురస్కారం లభించింది. తిరుపతిలో ఆదివారం జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టరు డాక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా ఎంపీడీవో సురేంద్రనాథ్ ఈ పురస్కారం అందుకున్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా సురేంద్రనాథ్ చేస్తున్న సేవలకు ఈ పురస్కారం లభించింది. ఉత్తమ ఎంపీడీవో పురస్కారం అందుకున్న సురేంద్రనాథ్ ను పలువురు అభినందించడంతో పాటు శుభాకాంక్షలు తెలియచేశారు.

## ఎమరాల్డ్స్ కాలేజీలో ఘనంగా స్పార్క్ 2025



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** ఆదివారం స్థానిక ఎల్ఐసి రోడ్ లోని ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో స్పార్క్ 2025 పోటీలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఇంటర్మీడియట్ విద్యార్థి విద్యార్థుల ఆంగ్లభాష ప్రావీణ్యాన్ని పెంపొందించడం కోసం ప్రతి ఏడాది ఈ పోటీలను నిర్వహిస్తూ, విద్యార్థుల ఉన్నత విద్య అవకాశాలు అలాగే ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచుట కోసం ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్లు గిరిధర్ విశ్వనాథ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీడియో ప్రజెంటేషన్,గ్రూప్ డిస్కషన్,ఎక్స్ టెంపర్ తదితర విభాగాలలో విద్యార్థిని విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న నిరంజన్ రెడ్డి స్పార్క్ ఆఫ్ ది ఇయర్ 2025 అవార్డును అలాగే 5000 నగదు బహుమతిని సాధించడం జరిగింది. డింపుల్ కారుణ్య అనే విద్యార్థిని ద్వితీయ స్థానం సాధించి మూడు వేల రూపాయల నగదు బహుమతిని, అదేవిధంగా సుదేవి అనే విద్యార్థిని తృతీయ స్థానం సాధించి వెయ్యి రూపాయల నగదు బహుమతిని కైవసం చేసుకోవడం జరిగింది. ఈ పోటీలకు న్యాయ నిర్నేతలుగా పాల్ సుధాకర్, సైమన్ శ్రీహరిలు వ్యవహరించారు. విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల సిబ్బంది జానకిరామ్,శ్రీనివాసులు, పార్థసారథి,నాదముని, ప్రిన్సిపాల్ మదన్మోహన్, భాను కిరణ్ అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవం

## అవార్డు అందుకున్న లక్ష్మీ దుర్గ



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** 76వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు దగ్గర నుంచి అవార్డు అందుకుంటున్న లక్ష్మీ దుర్గ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి జి పి, జిఎస్ఎస్ఎస్ విధి నిర్వహణలో తమ విధులను అంకితభావంతో నిర్వహించినందుకు కలెక్టర్ ద్వారా ఈ అవార్డును అందుకోవడం నాకు చాలా సంతోషంగా ఉంది.

## ప్రకాశం మునిసిపల్ పార్క్ వాకర్స్ అసోసి యేషన్ అధ్యక్ష కార్యదర్శులుగా గోపీనాథ్, చంద్రకాంత్‌ల ఎన్నిక



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రకాశం మున్సిపల్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా గోపీనాథ్, కార్యదర్శిగా పి.చంద్రకాంత్‌లు ఎన్నికయ్యారు. ఆదివారం పార్క్ లో అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. టీటీడీ ఉద్యోగ సంఘాల మాజీ నాయకులు టి.దాసు, బీసీ సంఘాల నాయకులు కేశవులు ఉడయార్,జర్నలిస్ట్ కోలా లక్ష్మీపతి ల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో అధ్యక్ష కార్యదర్శులు ఎన్నికైనట్లుగా ప్రకటించిన అనంతరం మిగిలిన కమిటీ సభ్యుల ఎన్నిక 15 రోజుల్లోగా ప్రకటించనున్నట్లు వెల్లడించారు. ప్రకాశం మున్సిపల్ పార్కులో ప్రతినిత్యం వాకింగ్ చేసే మిత్రుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, పార్కులో అభివృద్ధి పనులను మెరుగుపరుచుకోవాలని,నూతన వాకర్స్‌కు అసోసియేషన్లో సభ్యత్వం అవకాశం కల్పించాలని వాకర్స్ నాయకులు తీర్మానించారు.ఈ సందర్భంగా గతంలో అధ్యక్షులుగా పనిచేసిన వెంకటరెడ్డి,ఎర్రం రెడ్డి లను సభ్యులు దుశ్శాలువతో సన్మానించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు బి.లక్ష్మయ్య యాదవ్, మురళీమోహన్, జగన్నాథం, రాజేశ్వరి, సుబ్బయ్య, మధుబాబు, ముని రెడ్డి, మునిబాబు, బలరామిరెడ్డి, రఘునాధ బాబు, తన్నీరు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు



**నగరి, మేజర్ న్యూస్:** ఆధునిక, నవ భారత దేశం రిపబ్లిక్ గా అవతరించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకొని 76వ రిపబ్లిక్ దినోత్సవాలను మరింత ఉత్సాహంగా జరుపుకోవడం చాలా ఆనందదాయకమని తెలిపారు. 76వ రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా వివిధ అంశాలపై నిర్వహించిన క్విజ్, వ్యాస రచన, వక్తృత్వం, డిజైనింగ్, పెయింటింగ్, రంగోలి వంటి పోటీలలో మొదటి మూడు స్థానాలలో నిలిచిన విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్ బహుమతులను అందించారు. కేడెట్స్ కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. భాస్కర రాజు, కెప్టెన్ డా. భాస్కర్, కోఆర్డినేటర్ డా.ఇందిరా ప్రియదర్శిని, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర బృందం, కేడెట్స్, ఇతర విద్యార్థులు పాల్గొన్నారు.

## పాలచురులో ఘనంగా గణతంత్ర వేడుకలు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని వాడవాడల గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతి పంచాయతీ నందు త్రివర్ణ పతాకం వాడ వాడలా ఎగవేశారు. ఇందులో భాగంగా మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఎస్సై నాగరాజ్ ఆధ్వర్యంలో, తహసీల్దార్ కార్యాలయం నందు ద్వారకానాద్ రెడ్డి ఆధ్వర్యంలో, ఎంపీడీవో కార్యాలయం నందు మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు భరోసా కేంద్రం నందు జి ప్రవీణ ఆధ్వర్యంలో పెళ్కాకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి సుజాత ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. అదేవిధంగా మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలచూరు నందు తిరుపతి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎద్దుల నరేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకం ఎగరవేసి విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు.

## రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



**గుడిపాల మేజర్‌న్యూస్:** గణతంత్ర దినోత్సవ సందర్భంగా గుడిపాలలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ సచివాలయాలు, పాఠశాలలు కాలేజీల్లో జాతీయ జెండాను ఆదివారం ఎగరవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శివరాజ్, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ గణపతి, పోలీస్ స్టేషన్లో ఎస్సై రామ్మోహన్, ప్రభుత్వాసుపత్రిల్లో డాక్టర్లు రశ్మిత, సంధ్య, వెలుగు కార్యాలయంలో ఏపీఎం సుధారాణి, సిఎన్ఆర్ కళాశాలలో కరస్పాండెంట్ లోకేష్, వసంతాపురం పాఠశాలలో స్థానిక సర్పంచ్ రజనీకాంత్, గ్రామీణ బ్యాంకులో మేనేజర్ రజిని బాబు, ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ ప్రసాద్ రావు, సింగిల్ విండో కార్యాలయంలో సీఈవో సెల్వం లు జాతీయ జెండాలను ఎగురవేశారు.

## వాడవాడలా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం వాడవాడలా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని దేవళం పేట సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం కరస్పాండెంట్ గుణశేఖర్ అనితల ఆధ్వర్యంలో జెండాను ఎగరవేసి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. యనమల మంద లో నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి మరకాల కుప్పం సుధాకర్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. వెదురుకుప్పం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అమర్నాథ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్,సచివాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలలో జాతీయ జెండాను ఎగురవేసి అమరవీరుల త్యాగాలను గురించి వివరించారు.





**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్ న్యూస్:** ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.టాస్క్ ఫోర్స్ ఎస్పీ పి.శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి,గౌరవ వందనం చేశారు.ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.తరువాత ఆయన తన సందేశంలో తన సహచర ఉద్యోగులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఇందులో వ్యాఖ్యాతగా వ్యవహరించిన సీఐ సురేష్ కుమార్ వందన సమర్పణ చేశారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీలు జి.బాలిరెడ్డి,వి.శ్రీనివాస రెడ్డి,ఎండీ షరీఫ్,ఏసీఎఫ్ జె.శ్రీనివాస్,ఆర్ఐబి. సాయి గిరిధర్, ఎస్ఐ రఫీ, ఏసీఎఫ్ లు మురళీకృష్ణ, ప్రేమ, ఆర్ ఎస్ఐలు, అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

**వీక్ష ది స్కూల్‌లో...**



**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** వీక్ష ది స్కూల్ నందు 76వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక బైరాగి పెట్టాడా ఆర్చి నందు వీక్ష ది స్కూల్ నందు ఆదివారం ఉదయం భారత దేశ ఔన్నత్యానికి చిహ్నంగా త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి గణతంత్ర దినోత్సవం ప్రాధాన్యతను పిల్లలకు చక్కగా వివరించారు అలాగే మహాత్మా గాంధీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు వంటి మహానుభావుల వేషధారణలో పిల్లలు ఆకట్టుకున్నారు. అని పాఠశాల డైరెక్టర్ మెట్టపల్లి విమల తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్, డాక్టర్. తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మన దేశ నిర్మాణం పాఠశాల నుండి ఆరంభం అవుతుందని దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరు కూడా పాలుపంచుకోవాలన్నారు.

**శ్రీకాళహస్తి నియోజకవర్గంలో**







**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో 76 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు. విద్యాసంస్థలు. శ్రీకాళహస్తి న్యాయ సంస్థలు. పోలీస్ కార్యాలయలు. శ్రీకాళహస్తి ఆర్డిఓ ఆఫీస్. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం. ప్రైవేట్ విద్యా సంస్థలు. సచివాలయాలు. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ కార్యాలయం వివిధ సంస్థలలో జాతీయ జెండా ఎగరవేసి గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణం రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో 76 వ గణతంత్రం దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి. ఆర్డీవో భాను ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. జెండా వందనం చేసి స్వతంత్ర సమరయోధులకు వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జలకు పోలీస్ స్కాట్ వారిచే వందనం చేశారు. ఎమ్మెల్యే ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులకు ప్రశంస పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆర్డీవో ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు. కోర్టు సముదాయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడు కల్లో భాగంగా శ్రీకాళహస్తి శ్రీకాళహస్తి ఆవరణలో 12వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్ చేతుల మీదుగా జాతీయ జెండా ఎగరవేసి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ బేబీ రాణి, జూనియర్ సివిల్ జడ్జ్ కృష్ణప్రియ , కోర్టు సిబ్బంది, బార్ కౌన్సిల్ మెంబర్లు, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుక లను జరుపున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ కరిముల్లా, ఆంటోనీ, శంకర్, నాగరాజు, విజయ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలి గణతంత్ర దినోత్సవం సందర్భంగా పరిపాల భవనం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వణాధికారి టీ బాపి రెడ్డి. డిప్యూటీ ఈవో ఎన్.ఆర్ కృష్ణారెడ్డి. దేవస్థానం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**యాదమరి ఘనంగా గణతంత్ర దినోత్సవం**

**యాదమరి, మేజర్‌న్యూస్:** కె.గొల్లపల్లె ఉన్నత పాఠశాల నందు గణతంత్రదినోత్సవం ఘనంగా నిర్వహించి నారు. పిన్సిపాల్



ఎ.పి.లలిత గణతంత్ర దినోత్సవం విశిష్టతను తెలియజేస్తూ, సాంస్కృతిక కార్యకమాలు, బహుమతులు ప్రధానం చేశారు. ఐదవ తరగతి విద్యార్థి దిలీప్ ప్రదర్శించిన భరతనాట్యం, శివ నృత్యం, ఉపాధ్యాయులను కమీటి సభ్యులను ఆశ్చర్య పరచింది,అనంతరం స్వీట్స్ పంచారు. కమీటిచైర్మన్ నవీన్, హెచ్.యం.లలిత ఉపాధ్యాయులు కనకాచారి, మదన్ కలసి దిలీప్ కి1200నగదు బహుమతి, ఇచ్చినారు. అరుణ మేడం స్టీల్ పాత్ర బహుమతిగా ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమం నకు విద్యార్దులు, చైర్మన్ నవీన్ విద్యాకమీటిసభ్యులు, వెంకటేష్, పురుషోత్తం, సర్పంచ్ రాధ,వేణు నాయుడు, ఉపాద్యయబృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**ఐరాల మండలంలో....**



**ఐరాల మేజర్‌న్యూస్:** 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం ఉదయం ఐరాల మండలంలోని కాణిపాకం ఆలయ ఆవరణలో ఆలయ ఈవో కె.పెంచల కిషోర్ ,ఐరాలమండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ధనలక్ష్మి,తహిశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె.మహేష్ కుమార్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్,ఐరాల పోలీస్ స్టేషన్లో ఎస్ఐ, మండల విద్యాశాఖ కార్యాలయంలో విద్యాశాఖ అధికారి, పశు వైద్యశాలలో సహాయ సంచాలకులు డాక్టర్ పద్మావతి,కాణిపాకం పోలీసు స్టేషన్ లో ఎస్ ఐ ధరనిధరలు,ప్రభుత్వ ,ప్రవేటు పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు, మహాత్మా గాంధీ చిత్రపటాన్ని ఉంచి పూజలు నిర్వహించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు అనంతరం ఘంతంత్ర దినోత్సవం గురించి ప్రసంగించారు. ఈకార్యక్రమంలో వివిధశాఖ అధికార్లు విద్యార్థులు, విద్యార్థినిలు ఉపాధ్యాయులు, ఉపద్యాయునిలు తదితరులు పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధిలో మోడీ సేవలు ఎనలేనివి: పి.సి.రాయల్



**తిరుపతి, రెవెన్యూ, మేజర్‌న్యూస్:** దేశ అభివృద్ధి కోసం ప్రధానమంత్రి మోడీ అధిందిస్తున్న సేవలు యనలేనివి అని కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి.సి. రాయల్ కొనియాడారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక గాంధీ రోడ్డు లోని పి. సి.రాయల్ కార్యాలయం వద్ద మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అలాగే త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి పరువురికి మిఠాయిలు పంచి పెట్టారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం ప్రగతి పదంలో ముందుకు వెళుతున్నదని అన్నారు. గత 20 సంవత్సరములుగా ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని ఈ సందర్భంగా తెలియజేశారు. భారత రాజ్యాంగం భగవద్గీత లాంటిదని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పంచశీల సూత్రాలను ప్రధానమంత్రి అమలు చేస్తున్నారని రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ యొక్క సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సామంచి శ్రీనివాసులు, పెనుబాల చంద్రశేఖర్, ప్రముఖ న్యాయవాది అజయ్ కుమార్, మధుసూదన్ రెడ్డి, ఉదయగిరి కృష్ణమూర్తి, సుబ్రహ్మణ్యం రెడ్డి, ప్రేమ్ రాయల్, రత్న శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



**పి కొత్త కోట గురుకుల పాఠశాలలో...**

**పూతలపట్టు మేజర్‌న్యూస్:** మండ లంలోని పి కొత్తకోట గురుకుల పాఠశాల లో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు జరిగింది గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీరామ కోటేశ్వరరావు గారి పిలుపు మేరకు ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్ జెండా వందనం కు హాజరు కావడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులకు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీరామ కోటేశ్వరరావు, పూతలపట్టు గ్రంథాలయం అధికారి తాళ్ల రవీంద్రబాబు గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ రకాల పోటీలు నిర్వహించి వారికి ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్ గారు చేతుల మీదుగా బహుమతులు మెడల్స్ అందజేయడం జరిగింది. ఈ వేడుకలో ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్ మాట్లాడుతూ 100% మార్కులు తెచ్చుకున్న వారికి 25వేల రూపాయలు బహుమతి ఇస్తామని తెలిపారు. గ్రంథాలయ విలువలను కాపాడుతున్న తాళ్ల రవీంద్ర బాబును డాక్టర్ మురళీమోహన్ సాలువుతో సన్మానించి అభినందించారు.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



(మొదటిపేజీ తరువాయి)

కలెక్టర్ ప్రసంగించారు . అనంతరం జిల్లాలో ప్రజల సేవార్థం ఉపయోగించు వాహనాలు, శకటాల ప్రదర్శనతో పాటు విద్యార్థులచే సాంస్కృతిక నృత్యాల ప్రదర్శన జరిగింది. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకు న్నాయి. అలాగే కార్యక్రమంలో భాగం గా జమ్మూలో ఉగ్రవాదుల దాడులలో వీరమరణం పొందిన బంగారుపాళ్యం మండలం ఎగువ రాగి మాని పెంట కువరద రాజులు, సెల్వి దంపతుల కుమారుడు పంగల కార్తిక్ యాదవ్ కుటుంబానికి జిల్లా యంత్రాంగం తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పంగల కార్తిక్ యాదవ్ తల్లిదండ్రులను కలెక్టర్, ఎస్పీ,జెసి, డిఎఫ్ఓలు సన్మానించారు. అనంతరం శకటాల ప్రదర్శనలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందిన శాఖలతో పాటు సాంస్కృతిక ప్రదర్శనలో విశేష ప్రతిభ కనపరచిన పాఠశాలలో విద్యార్థులకు మెమెంటులను అతిథుల చేతుల మీదుగా అంద జేశారు. వివిధ శాఖలలో విధుల లో ఉత్తమ సేవలు అందించిన 317 జిల్లాస్థాయి ఇతర స్థాయి ఉద్యోగులకు కలెక్టర్ ఎస్పి, మేయర్ మీదుగా ప్రశంసా పత్రాల ను అందించారు అలాగే వివిధ శాఖల



ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను కలెక్టర్, ఎస్ పి, ఇతర అతిథులు పరిశీలించి, సంక్షేమ పథకాల లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ చేశారు. అందులో భాగంగా ఉద్యాన శాఖ ద్వారా సమగ్ర ఉద్యాన మిషన్ కింద ముదురు మామిడి తోటల పునరుద్ధరణ పథకం కొరకు 1,652 మంది మామిడి రైతులకు రూ. 2.25 కోట్లు మెగా చెక్కు



ను పంపిణీ చేశారు. చివరగా జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ఘనంగా ముగిసింది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ. భీమారావు, జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్. శ్రీనివాసరావు, చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు,ఎస్.పి మణికంఠ చందోలు, నగర మేయర్ అముద, పూతలపట్టు శాసనసభ్యులు కె.మురళీ మోహన్, జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, డిఎఫ్ఓ భరణి, డిఆర్ఓ కె.మోహన్ కుమార్ పాల్గొన్నారు.











## నగరపాలక సంస్థలో
# ఘనంగా గణతంత్ర వేడుకలు

**జెండా ఆవిష్కరించిన కమిషనర్ పి.నరసింహ ప్రసాద్**

**ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావు**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నగరపాలక కార్యాలయంలో ఆదివారం ఘనంగా జరిగాయి. చిత్తూరు పార్ల మెంటు సభ్యులు దగ్గుమళ్ల ప్రసాద్‌రావు ముఖ్యఅతిథిగా హాజరుకాగా నగర



కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్యాలయ ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహానికి ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావు, మేయర్ ఎస్ అముద, కమిషనర్ నరసింహప్రసాద్, డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, సహాయ కమిషనర్ ప్రసాద్, పలువురు కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నగరపాలక అధికారులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ దగ్గు మళ్ల ప్రసాద రావు మాట్లాడుతూ ప్రజలంతా సౌభాతృత్వం, స్వచ్ఛాయుతంగా బ్రతికే రోజు ఇదని, సమానత్వం, స్వేచ్ఛగా బ్రతికి హక్కును కల్పించిదన్నారు. అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కమిషనర్ పి నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ రాజ్యాంగం ప్రతి ఒక్కరికి సమానమైన హక్కులు కల్పించిందన్నారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న పారిశుద్ధ్య, ఇతర కార్మికులను ప్రశంసించారు. మేయర్ ఎస్ అముద "తేనెల తేటల మాటలతో దేశభక్తి గేయాన్ని ఆలపించారు. డిప్యూటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్, సహాయకమిషనర్ ప్రసాద్ మాట్లాడారు. పారిశుద్ధ్య కార్మికులను ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు ఘనంగా సత్కరించారు. ఉత్తమంగా విధులు నిర్వ



హించిన అధికారులు, ఉద్యోగుల కు ప్రశంసా పత్రాలు అందించా రు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, ఎంహెచ్వో డా. లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఏసీపీ నాగేంద్ర, నగరపాలక అధికారు లు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వేడుకగా గణతంత్ర దినోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

స్వర్ణాంధ్ర విజన్ 2047, వ్యవసాయ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్ కార్పొరేషన్ సంచార పశువైద్యశాల, పశు ఆరోగ్య శిబిరాలుపై శకటాలను ప్రదర్శించారు. వీటిలో మొదటి బహుమతి హౌసింగ్ ప్లానింగ్,




రెండో బహుమతి, డ్వామా, మున్సిపల్ కార్పొరేషన్, మూడో బహుమతి వ్యవసాయ శాఖ కైవసం చేసుకున్నాయి. స్పెషల్ బహుమతిని పోలీస్ డిపార్ట్మెంట్ వారికి వరించింది. పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన పోలీసు జాగిలాల ప్రదర్శన సందర్శకులను ఆకట్టుకున్నాయి.

**ఆకట్టుకున్న సాంస్కృతిక కళారూపాలు:–**మహాత్మా జ్యోతీబా పూలే గురుకుల పాఠశాల బాలికలు, తిరుపతి – జయహో జయహో, జిల్లా పరిషత్ హై స్కూల్, పునిగుండ్రం మండలం విద్యార్థులు– నింగివంగి నేల పొంగి, బాలికలు, తిరుపతి–రంగోలి బారే డోలున, జిల్లా పరిషత్ హై స్కూల్, మంగళ ట్రెండ్స్ విద్యార్థులు– గళ్ళు గళ్ళు, చిల్డ్రన్ స్కూల్ , ఏర్పేడు విద్యా ర్థులు – శ్రీ పద్మావతి మహిళా డిగ్రీకాలేజ్ విద్యార్థినులు– ప్రదర్శనలు ఆకట్టుకోగా పద్మావతి మహిళా డిగ్రీకళాశాల విద్యార్థినుల ప్రదర్శనకు మొదటి బహుమతి, గర్ల్స్ హైస్కూల్ తిరుపతి, రెండో బహుమతి, బాలికలు, తిరుపతి వారికి మూడో బహుమతి వచ్చింది. ప్రతిభ కనబరిచిన జిల్లా అధికారులకు, ఉద్యోగులకు, పోలీస్ అధికారులకు సిబ్బంది సుమారు 500 మందికి ప్రశంస పత్రాలను, పోలీస్ మెడల్స్‌ను అందించారు. అనంతరం ఫ్లెమింగో ఫెస్టివల్–2025 విజయవంతం చేయడంలో పాల్గొన్న అధికారు లకు ప్రశంసా పత్రాలను కలెక్టర్ అందించారు. వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, నగరపాలక కమిషనర్ మౌర్య, ఎస్పీ హర్షవర్ధన్ రాజు లతో కలిసి పరిశీలించగా గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డిఆర్ఓ నరసింహులు, ఆర్‌డిఓలు రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, కిరణ్మ యిలు కలెక్టర్ వెంట ఉన్నారు. మహిళా పోలీస్ స్టేషన్, సైబర్ క్రైమ్ వింగ్ , జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (సెర్ప్), పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా),మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ (ఐ.సి.డి.ఎస్),వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, పట్టు పరిశ్రమ శాఖ,పర్యాటకశాఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, చేనేత, జౌళిశాఖ, మత్స్యశాఖ,అటవీశాఖ పశుసంవర్ధక శాఖ వారు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి గ్రామీణ అభివృద్ధి సంస్థ, తిరుపతి జిల్లాకు సంబంధించిన ఉన్నతి పథకం ద్వారా ఎస్సి స్వయం సహాయక సంఘాల సభ్యులకు 5మందికి ఆటోలను పంపిణీ చేశారు. 2198 స్వయం సహాయక





సంఘాలలోని 20300 మంది సంఘ సభ్యులకు బ్యాంకు లింకేజీ, శ్రీనిధి, ఉన్నతి పథకాల లబ్ధిదారులకు రూ. 279.3కోట్లు, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా మహిళా సంఘాలకు రూ. 2.72కోట్ల రుణాల మెగా చెక్కులను లబ్ధి దారులకు పంపిణీ చేశారు. సూక్ష్మ నీటి సాగు పథకం ద్వారా 7మంది రైతులకు కలిపి డ్రిప్ ఇరిగేషన్ పరికరముల ను అందజేసారు.

ఈ వేడుక ల్లో తిరుపతి, చంద్ర గిరి, నగిరి, సత్యవేడు, కాళహస్తి శాసనసభ్యులు ఆరని శ్రీనివాసులు, పులివర్తి నాని, గాలి భాను ప్రకాశ్, కోనేటి ఆదిమూలం, బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్ర మణ్యం, జిల్లా అధి కారు లు జిల్లా ప్రజలు, పాఠ శాలల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, సీనియర్ సిటిజన్లు పాల్గొ న్నారు. వ్యాఖ్యాతగా వ్యవహరించిన కృష్ణవేణి జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాన్ని అందించారు.

జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## డాక్టర్ అంబేద్కర్ సేవలు స్మరించుకోవాలి

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం బహుదూర్ పేట 8 వార్డ్ సచివాలయంలో గణతంత్ర దినోత్సవం శుభ సందర్భంగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర వన్నె కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ క్లస్టర్ ఇంచార్జ్ మిన్నల రవి. 8వ వార్డు ఇన్చార్జి యూనిట్ ఇంచార్జ్ తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు. సుబ్బయ్య. సచివాలయ సిబ్బంది. 95వ బూత్ బిఎల్ఎ రామ్మూర్తి, 96వ బూతు బిఎల్ఏ మణి సుబ్రహ్మణ్యం. రాజ్యాంగ



రచయిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ అంబేద్కర్ పటానికి పూజ కార్యక్రమా లు జాతీయ పతాకాన్ని ఆనందంగా ఎగరవే యడం జరిగింది. సచివాలయం సంబంధించి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు. నాయకులు పాల్గొనడం జరిగింది.

## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ, ఉప సర్పంచ్ శాంతి శేషాద్రి, ఇన్చార్జి ఓపి ఆర్డీ నాగరత్నమ్మ ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులకు దుస్తులు, నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. అనంతరం మాజీ సైనికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి ఆలయంలో అన్నదానం

**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధీనంలో ఉన్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయం ఆవరణలో తిరుపతి వాస్తవులు గోపాలం ఉషాదేవి వారి మేనల్లుడు గోపాలం హిమ భరత్



కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ అధికారి సురేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవాల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ విన్యాసాలు



**శ్రీకాళహస్తిఅర్బన్, మేజర్‌న్యూస్ :** గణతంత్ర దినోత్సవాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు వివిధ విన్యాసాలు ప్రదర్శిస్తూ, ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వతంత్ర సమర యోధుల త్యాగాలను మరువరాదని విద్యార్థులకు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కమీషనర్ పార్వతి, యూత్ చైర్మన్ అజారుద్దీన్, స్కౌట్ మాస్టర్లు వెంకటాద్రి, హేమకుమార్, యోగనందం, మహేంద్ర, గైడ్ కెప్టెన్లు నిర్మల, పద్మావతి, బాబుఅగ్రహారం పురపాలక ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, సరస్వతి బాయ్ పురపాలక ఉన్నత పాఠశాల, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ పాల్గొన్నారు.

## అవిలాల పంచాయతీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** రూరల్ మండలం అవిలాల గ్రామపంచాయతీ నందు సర్పంచ్ సివి. రమణ, కార్యదర్శి శ్రీలేఖ ఆధ్వర్యంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం



సర్పంచ్ ప్రసంగిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో ముందు ఆలోచనతో అన్ని మతాల కులాల వర్గాల వారిని దృష్టిలో ఉంచుకొని ఇప్పటికీ అందరికీ ఆమోదయోగ్యమైన రాజ్యాంగాన్ని 1950 సంవత్సరం జనవరి 26 న రూపొందించారని, రాజ్యాంగబద్ధంగా మనం పరిపాలన చూసుకుంటున్నామని, దీనిని గణతంత్ర దినోత్సవం అంటారని తెలిపారు. అనంతరం చిన్న పిల్లలు వివిధ స్వాతంత్ర యోధుల వేషధారణ లతో అలరించారు.

## మాలమహానాడు ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో మండల మహాల మహానాడు ఆధ్వర్యంలో ఆదివారం రిపబ్లిక్ డే నిర్వహించారు. స్థానిక తాసిల్దారు కార్యాలయం వద్ద పెద్దపంజాణి మాల మహానాడు మండల అధ్యక్షుడు మంజునాథ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి రిపబ్లిక్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపంజాణి మండల అభివృద్ధి అధికారి బాలాజీ, మండల ఎంపీపీ రెడ్డప్ప , మండల మాల మహానాడు అధ్యక్షుడు మంజునాథ్, మండల ప్రజా సంఘాల నాయకులు జిల్లా ప్రచార కార్యదర్శి తిప్పయ్య ,యూత్ అధ్యక్షుడు వెంకటేష్, చిన్నరెడ్డప్ప సుధాకర్, రంగప్ప, శివన్న, మునరత్నం, కేశవ, కదిరప్ప, రేణుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో 76వ గణతంత్ర దినోత్సవం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పలమనేరు శాఖా గ్రంథాలయంలో జాతీయ జెండాను గ్రంథాలయ అధికారి హేమ కుమార్ ఎగరవేశారు. ఈ గణతంత్ర దినోత్సవం అనేకమంది దేశభక్తుల త్యాగ ఫలితంగా లభించిన స్వతంత్ర



భారతదేశం. ఈ స్వతంత్ర భారతదేశంలో ప్రతి పౌరుడు గౌరవిస్తూ రక్షించుకోవాల్సిన బాధ్యత ఉందని సందేశానిచ్చారు ఈ కార్యక్రమంలో గురు రాజారావు, కృష్ణమూర్తి, గౌస్ ,నందగోపాల్, మోహన్, విశ్రాంతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్ న్యూస్:** ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవంను (రిపబ్లిక్ డే) పురస్కరించుకుని స్థానిక కొర్లగుంట యూనియన్ ఆఫీస్ నందు వేడుకలు యూనియన్ గౌరవాధ్యక్షుడు ఎం. తంగవేలు మేస్త్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా యూనియన్ ఉపాధ్యక్షుడు డి.అల్లా బాషా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్





అధ్యక్షుడు ఎం.శేఖర్ గణతంత్ర దినోత్సవం యొక్క గొప్పతనాన్ని యూనియన్ నాయకులు,సభ్యులు అందరికీ వివరించారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన సుమారు 100 మందికి పైగా సభ్యులకు మిఠాయిలు పంచిపెట్టారు.

### సాయినగర్ గ్రామపంచాయతీలో

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** రూరల్ మండలం సాయినగర్ గ్రామపంచాయతీలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సాయినగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ డి.వి. రమణమాట్లాడుతూ



1950వ సంవత్సరంలో ఇదే రోజున భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని, ఆ రోజు నుండి భారతదేశం పూర్తిగా ప్రజా ప్రభుత్వముగా సంతరించుకుందని తెలియజేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఎంతో దూర దృష్టితో అన్ని మతాల, కులాల, వర్గాల వారిని దృష్టిలో ఉంచుకుని ఇప్పటికీ అందరికీ ఆమోదయోగ్యమైన రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు. విద్య, వైద్య, విజ్ఞానం లాంటి అనేక రంగాలలో భారత దేశం ప్రపంచ స్థాయిలో ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. ఇదే స్ఫూర్తితో సాయినగర్ గ్రామపంచాయతీలో ప్రతి ఒక్కరూ భారతదేశ సౌభాతృత్వాన్ని కాపాడడానికి తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు, మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ , చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నానిల సహకారముతో ప్రజల ఆశయాలకు అనుగుణంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం సచివాలయ అధికా రులతో కలిసి మన పంచాయతీని దేశములోనే ఆదర్శ పంచాయతీగా తీర్చి దిద్దుతామని ప్రతిజ్ఞ చేశారు. పంచాయతీ కార్యదర్శి శ్రీమతి టి. శ్రీలేఖ, ఉప సర్పంచ్ టి సోమశేఖర రెడ్డి మాట్లాడుతూ మహిళల భద్రత, స్వేచ్ఛ, సమానత్వం, విలువలు మొదలగు వాటి గురించి ప్రజలలో చైతన్యం తీసుకురావాలని, మన రాష్ట్రాన్ని దేశాన్ని అగ్రగామిగా నిలపడానికి అందరూ తమ వంతు బాధ్యతగా చేతులు కలపాలని తెలియజేశారు. సాయినగర్ లోని మండల ప్రాథమిక పాఠశాల మోడల్ పాఠశాల గా ఎన్నిక అయినందుకు పలువురు పాఠశాల సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భముగా పాఠశాల విద్యార్థులను, పాఠశాల సిబ్బందిని ,పారిశుద్ధ్య సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎం పి టి సి సభ్యులు, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, సంఘమిత్రాలు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

### 23 వార్డు సచివాలయంలో

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం 23 వార్డు సచివాలయంలో తెలుగుదేశం నేత నాగమల్లి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. స్వతంత్ర సమరయోధులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నాగమల్లి వినయ్ కుమార్. సచివాలయం సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.



## నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా సీపీఎం బైక్ ర్యాలీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం తప్పా మోడీ ప్రభుత్వం దేశాభివృద్ధికి చేస్తున్న కృషి మాత్రం శూన్యమని సీపీఎం నాయకులు విమర్శించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆదివారం శ్రీకాళహస్తి పట్టణంలో సీపీఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు వ్యతిరేకించాలని నినాదాలు చేశారు. కార్పొరేట్ అనుకూల విధానాలను ఖండించారు. రైతులు పండించే అన్ని పంటలకు మద్దతు ధరలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 1నుంచి అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. వ్యవసాయ మార్కెట్లను నిర్వీర్యం చేసే నేషనల్ ఫ్రేమ్ వర్క్ పాలసీని వెనక్కుతీసుకోవాలని డిమాండ్ చేశారు. కో- ఆపరేటివ్ వ్యవస్థను ధ్వంసం చేసే కేంద్ర ప్రభుత్వ నేషనల్ కో ఆపరేటివ్ పాలసీపై వెనక్కి తగ్గాలన్నారు. వ్యవసాయ రంగంలోకి కార్పొరేట్ కంపెనీల చొరబాటుకు అవకాశం ఇచ్చే డిజిటల్ అగ్రిమిషన్



విధానాన్ని రద్దుచేయాలని సూచించారు. ఉపాధి హామీ పథకాన్ని మరింత బలపరిచి రోజువారీ వేతనం రూ.600 ఇవ్వాలనీ, 200 పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. చేయాలి. మత సామరస్యాన్ని కాపాడుకుంటూ మత విద్వేషాలను తిప్పికొడదామంటూ పిలుపునిచ్చారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, పెనగడం గురవయ్య, రాధమ్మ, సంక్రాంతి వెంకటయ్య, వెంకటేష్, రాజా తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతి వీర సంగోలి రాయన్న విగ్రహం ప్రతిష్ఠించాలి

**-తిరుపతి జిల్లా కురుబ, కురుమ, కురువ సంఘం డిమాండ్**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో ఏదేని ప్రధాన కూడలిలో క్రాంతి వీర రంగోలి రాయన్న విగ్రహాన్ని ప్రతిష్ట చేయాలని తిరుపతి జిల్లా కురుబ, కురుమ కురువ సంఘం అధ్యక్షుడు మంగిరి రెడ్డప్ప రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ప్రెస్క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రాంతి వీర సంగోలి రాయన్న జన్మదినం 1798 ఆగస్టు 15 అలాగే ఆయన మరణించిన రోజు 1831 జనవరి 26 కావడం విశేషమన్నారు. ఇలాంటి గొప్ప నాయకులను మన ప్రభుత్వం గుర్తించుకుని, వారి శిలాఫలకాలను అన్ని ప్రధాన నగరాల కూడళ్లలో ప్రతిష్టించి వారి యొక్క అమూల్యమైన జీవిత చరిత్రను నేటి తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా తమ సామాజిక వర్గం సుమారు 12 కోట్ల మంది ఉన్నారు కాబట్టి..తిరుపతి నగరంలో కురుబ, కురుమ, కురువ కమ్యూనిటీ భవనం కోసం స్థలం కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఉమ్మడి చిత్తూరు జిల్లాకు సంబంధించి తమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి ఎమ్మెల్సీ ఇవ్వాలని అన్నారు. గొర్రెలు, మేకలు పెంపకం దారుల సొసైటీ చైర్మన్గా తిరుపతి జిల్లా కురుబ కులస్తులకు స్థానం కేటాయించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చినట్లే గొర్రెలు, మేకలు 90 శాతం సబ్సిడీతో కురబలకు లోన్ ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షుడు కే.రెడ్డి కుమార్, కార్యనిర్వాహక అధ్యక్షుడు డి.పోతయ్య, ప్రధాన కార్యదర్శి ఆర్. రమేష్, కార్యదర్శి టి.రవి, కోశాధికారి జి. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.







## ప్రభుత్వ కార్యాలయాలలో గణతంత్ర దినోత్సవం వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలల్లో భాగంగా శ్రీకాళహస్తి పట్టణం శ్రీకాళహస్తి సబ్ రిజిస్టర్ కార్యాలయం ఆవరణలో సీనియర్ అసిస్టెంట్ హబీబుల్లా చేతులు మీదుగా జాతీయ జెండా ఎగరవేసి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. శ్రీకాళహస్తి తాసిల్దార్ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శ్రీకాళహస్తి పట్టణం తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ లక్ష్మీనారాయణ చేతులు మీదుగా జాతీయ జెండా ఎగరవేసి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. శ్రీకాళహస్తి సబ్ జైల్ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలల్లో భాగంగా శ్రీకాళహస్తి పట్టణం శ్రీకాళహస్తి సబ్ జైలు ఆవరణలో సబ్ జైల్ సూపరింటెంట్ శ్రీకాంత్ చేతులు మీదుగా జాతీయ జెండా ఎగరవేసి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ పోలీస్ సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

## రూ.5 లక్షలు బీమా చెక్కులు పంపిణీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గం నుండి జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలు ఇద్దరు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారు. మరణించిన క్రియాశీల కార్యకర్తల కుటుంబాలకి 5 లక్షలు రూపాయల బీమా చెక్కులను ఆదివారం నియోజకవర్గ ఇన్చార్జి వినుత కోట సమక్షంలో మంగళగిరిలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, పార్టీ పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ కుటుంబ సభ్యులకు అందించారు. చెక్కులు అందుకున్న వారు ఇటీవల మరణించిన శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు కి చెందిన ముద్దూరు వెంకటరామయ్య సతీమణి సుధారాణి , రేణిగుంట పట్టణం అరవ రాఘవేంద్ర. సతీమణి అరవ భాను. కార్యక్రమంలో సభ్యత్వం చేసిన క్రియా వాలంటీర్ సభ్యులు కావలి శివకుమార్. రాఘవయ్య పాల్గొన్నారు.



## మాంబట్టు హైస్కూల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

**తడ, మేజర్‌న్యూస్:** తడ మండలం చిన్న మాంబట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు జాతీయ పతాకాన్ని మాజీ సర్పంచ్ వేనాటి రాజారెడ్డి ఆవిష్కరించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలను ఆలపించారు గణతంత్ర దినో త్సవం సందర్భంగా జరిగిన వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు మాజీ సర్పంచ్ వేనాటి రాజారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హెచ్ డి పణివేణి, పాల్చూరు మోహన్ రావు, విజయ్ కుమార్, కామిరెడ్డి మౌళి రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



### ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే దేశానికి స్వాతంత్ర్యం

ఎందరో మహానుభావుల ప్రాణత్యాగాల ఫలితమే భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిందని ఎల్లవేళలా మహానుభావులను గుర్తుపెట్టుకోవాలని ప్రతి వ్యక్తి దేశభక్తిని చాటాలని తడ మండల బిజెపి అధ్యక్షులు చిల్లకూరు తేజ రెడ్డి పేర్కొన్నారు. 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు మండల బిజెపి కమిటీ ఆధ్వర్యంలో అక్కంపేటలో ఘనంగా నిర్వహించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కృష్ణమూర్తి, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర సామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపి విరామ సమయంలో పద్మశ్రీఅవార్డు గ్రహీత సుభాష్ పాలేకర్, సినీ నటి శ్రీముఖి లు వేర్వేరుగా స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయక మంటపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.




# ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం పట్టణం కొత్తపేటలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను దళిత యువజన సేవా సంఘం తరఫున ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా దళిత యువజన సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కన్నన్ ఆధ్వర్యంలో కొత్తపేట నుండి అంబేద్కర్ విగ్రహం వరకు అంబేద్కర్ చిత్ర పటాన్ని చేత పట్టి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్న తర్వాత దళిత నాయకులు, మహిళలు ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం దళిత యువజన సేవా సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ భారతదేశానికి 1947 ఆగస్టు 15వ తేదీన స్వాతంత్రం వచ్చిన అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సారథ్యంలో ప్రపంచం మెచ్చే రాజ్యాంగాన్ని రచించడం జరిగిందన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని 1950 జనవరి 26వ తేదీన అమలులోనికి తీసుకువస్తూ ఆనాడే భారతదేశానికి పూర్తి స్వతంత్రం వచ్చిందని ప్రకటించినట్టు తెలిపారు. రాజ్యాంగం అమలులోనికి వచ్చి 76 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రాజ్యాంగాన్ని రచించిన మహనీయులను గుర్తు చేసుకుంటూ అంబేద్కర్ చిత్రపటాన్ని చేత పట్టి ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఆనాడు అంబేద్కర్ భారత జాతి ఔన్నత్యాన్ని, ప్రజల ఎదుగుదలను, సమ సమాజ స్థాపనను దృష్టిలో పెట్టుకుని ఎన్నో అవమానాలను భరించి, ప్రతి ఒక్కరికి ఆమోదయోగ్యమైన రాజ్యాంగాన్ని జాతికి అంకితం చేశారన్నారు. అలాంటి మహానుభావున్ని స్మరించుకుంటూ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.



ఆధ్వర్యంలోనూ,గ్రామ పంచాయతీల వద్ద,వివిధ స్కూల్లో సర్పంచులు, ఆధ్వర్యంలో త్రివర్ణ పతకం ఆవిష్కరణలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 26 డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అమలైన దినోత్సవంగా వివరించారు.విద్యార్థులు జాతీయ గీతాలు ఆలపించారు. స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అన్ని కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.



### వాడవాడలా రిపబ్లిక్ డే వేడుకలు

**వి.కోట, మేజర్‌న్యూస్:** 76వ గణతంత్ర దినోత్సవ వేడు కలు మండల పరిధిలోని వాడవాడలా ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా వి.కోట మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పి.యన్ లక్ష్మమ్మ మరియు తనయుడు పి.యన్ నాగరాజు మండల పరిషత్ కార్యాలయం వద్ద యం.పి.పి. యువరాజు, రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ పార్వతి ఆధ్వ ర్యంలో, స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద సిఐ.వెంకటరమణ రెడ్డి

### తొట్టంబేడులో ఘనంగా గణతంత్ర వేడుకలు

**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** మండలంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో సురేంద్రనాథ్ జాతీయ పతాకం ఆవిష్కరించారు. ఇక మండల వనరుల కేంద్రం వద్ద ఎంఈవో భారతి జాతీయ పతాకం ఆవిష్కరించారు. తొట్టంబేడు తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు మధుసూదనరావు జాతీయ జెండా ఆవిష్కరించారు. అటవీశాఖ, పోలీసు, పంచాయతీరాజ్ శాఖ, విద్యుత్ శాఖ, ఐసీడీఎస్, గృహ నిర్మాణశాఖ కార్యాలయం వద్ద ఆ శాఖ అధికారులు జాతీయ పతాకం ఆవిష్కరించారు. ఇక మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల వద్ద ఆ శాఖ ఉద్యోగులు జాతీయ పతాకం ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులతో పాటు పలువురు పాల్గొన్నారు.



# ప్రజా సంకల్ప వేదిక మీడియా అండ్ జర్నలిజం రాష్ట్ర సలహాదారులుగా నూరేషా

## – రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా అశోక్ కుమార్ రెడ్డి

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** ప్రజా సంకల్ప వేదిక మీడియా అండ్ జర్నలిజం రాష్ట్ర సలహాదారులుగా రొంపిచెర్ల కు చెందిన గుమ్ము దూరు నూరేషా ను నియమిస్తూ ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాదిరి రంగ సాయి రెడ్డి నియామక పత్రాలను అందజేశారు. ఆది వారం తిరుపతిలోని యూత్‌హాస్టల్‌లో రాష్ట్రస్థాయి ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్నారు. అలాగే రొంపిచెర్ల కు చెందిన దేవులపల్లి అశోక్ కుమార్ రెడ్డిని ప్రజా సంకల్ప వేదిక మీడియా అండ్ జర్నలిజం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ప్రజలను చైతన్య పరచడానికి ప్రజా సంకల్ప వేదిక ఉపయోగపడుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కృషి చేయాలని కోరారు. జర్నలిజం వృత్తిలో పనిచేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. అనంతరం ప్రజాసంకల్ప వేదిక రాష్ట్ర సలహాదారులు గుమ్ముదూరు నూరేషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవులపల్లి అశోక్ కుమార్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో తమ వంతు కృషి చేస్తామని, ఈ అవకాశం కల్పించిన ప్రజాసంకల్ప వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాదిరి రంగ సాయి రెడ్డి, మీడియా అండ్ జర్నలిజం విభాగం రాష్ట్ర అధ్యక్షులు నరేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.




# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలు

**తడ, మేజర్ న్యూస్:** జాతీయ 15వ ఓటర్ల దినోత్సవ వేడుకలు తడ మండలం కారూరు పంచాయతీలో ఘనంగా నిర్వహించారు గ్రామంలోని సీనియర్ సిటిజన్స్ ను నూతన ఓటర్లను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువత ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఎన్నికల్లో నిర్భయంగా స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని సరైన ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవాలని ఓటు రాజ్యాంగం ప్రతి ఒక్కరికి కల్పించిన హక్కు అని దేశ భవిష్యత్తున్ యువత చేతిలో ఉందని ఓటు అనే ఆయుధంతో తలరాతలు మార్చవచ్చునని యువత రాజకీయాల్లో రావాలని కోరారు గ్రామ ఓటర్ల చేత ఎన్నికల్లో ఓటు అమ్ముకోకుండా నిర్భయంగా నిజాయితీగా ఓటు హక్కును ఉపయోగించు కుంటామని ప్రతిజ్ఞ చేయించారు సీనియర్ సిటిజన్స్ స్వామినాథన్ రెడ్డి, మున స్వామి రెడ్డి, రాజన్, గజేంద్ర ను శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి బాబు, డిజిటల్ అసిస్టెంట్ ప్రజా ప్రతినిధులు తడ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి నీలకంఠం, బీసీ సెల్ నాయకులు జీవా, స్వామినాథన్ తదితరులు పాల్గొన్నారు.



# అలరించిన సాంస్కృతి సాంస్కృతిక కార్యక్రమాలు

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** చిట్టమూరు మండలం అరవపాలెంలోని సన్నారెడ్డి బాలకృష్ణారెడ్డి, గుణపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల లలో 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధానోపాధ్యాయులు ఎ.ప్రభావతి,బి భూపయ్యలు జాతీయ జెండాను ఎగురవేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులతో కలసి స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. విద్యార్థులకు వ్యాసరచన,వక్తృత్వ, ఆటల పోటీలు నిర్వహించి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు అరవపాలెంలో స్థానిక సర్పంచ్ నల్లారెడ్డి రాజేష్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేశారు. విద్యార్థులు ఆలపించిన గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గుణపాడు ఎస్ఎంసి చైర్మన్ టి సుధీర్ కుమార్, సర్పంచ్ యన్ సుబ్రహ్మణ్యం ఆయా పాఠశాలల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.





# ఎందరో మహానుభావులు త్యాగాల ఫలితమే గణతంత్ర దినోత్సవం

**గూడూరు, మేజర్ న్యూస్:** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. సబ్‌కలెక్టర్ కార్యాలయం ఆవరణలో, సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా జాతీయ జెండాను ఎగురవేసిజెండా వందనం చేశారు. ముఖ్య అతిథిగా గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ విచ్చేసి గౌరవవందనం స్వీకరించారు. డాక్టర్ సునీల్‌కుమార్ మాట్లాడుతూ ఎందరో త్యాగదనుల పోరాటాల ఫలితమే గణతంత్ర దినోత్సవం అని తెలిపారు. అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం వల్లనే ఎందరో ఎన్నో పదవులు కానీ, అధికారం కానీ చేపట్టడం జరిగిందన్నారు. తమ తమ రంగాలలో నైపుణ్యం చూపించి, ప్రతిభ కనబరచిన వివిధ శాఖల వారికి, ప్రభుత్వం ఇచ్చిన ప్రశంసా పత్రాలను గూడూరు సబ్‌కలెక్టర్ రాఘవేంద్ర మీనా, గూడూరు డీఎస్పీ గీతాకుమారితో కలిసి అందజేశారు.



# చెర్రీస్ లాంగ్ కేఫ్ ప్రారంభం

**తిరుపతి మంగళం, మేజర్‌న్యూస్:** డాలర్స్ గ్రూప్ అధినేత, టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ సి.దివాకర్ రెడ్డి ఆదివారం స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానుల ఆహ్వానం మేరకు పలు కార్యక్రమాలలో నిర్విరామం లేకుండా పాల్గొన్నారు. ఇందులో భాగంగా మంగళం రోడ్డు డి మార్ట్ సమీపంలో చెర్రీస్ లాంగ్ కేఫ్ హోటల్‌ను ప్రారంభించారు. కేఫ్ యజమానులు ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికి సత్కరించారు. ఉన్నత లక్ష్యంతో ప్రారంభించిన కేఫ్‌లో నాణ్యమైన ఆహార పదార్థాలు ప్రజలకు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులను కోరారు




# వెంకటేష్ మృతి పార్టీకి తీరని లోటు : ఎంపీ

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** చిత్తూరు పార్లమెంటు జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పిటిసి వెంకటేష్ మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. వెంకటేష్ స్ఫూర్తితో టిడిపి బలోపేతానికి పాటుపడదా మంటూ టిడిపి నాయకులు, కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం గంగాధర నెల్లూరులో జరిగిన టిడిపి నేత స్వర్గీయ వెంకటేష్ సంతాప సభలో పాల్గొన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, జీడి నెల్లూరు టిడిపి మండలాధ్యక్షులు స్వామి దాస్, యాదవ సాధికార జిల్లా అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, టిడిపి నేతలు రాజశేఖర్ నాయుడు, దేవ సుందరం, రుద్రయ్య నాయుడు, జయశంకర్ నాయుడు, దేవరాజులు, రిటైర్డ్ ఎస్పి పీసీ స్వామి, టిడిపి కార్యకర్తలు జాన్, మోహన మురళి, నియాజ్ ఆలీ, జీవరత్నం, శాంత కుమార్, అరుల్, యాగమ రెడ్డి, హరీష్ యాదవ్, గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులతో కలిసి వెంకటేష్ చిత్రపటానికి పుష్పాలు సమర్పించి, ఘన నివాళి అర్పించారు. మాజీ జెడ్పిటిసి సేవలను కొనియాడారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను ఎంపీ దగ్గుమళ్ళ పరామర్శించారు. టిడిపి కార్యకర్త వెంకటేష్ కుటుంబానికి ప్రభుత్వంతోపాటు తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీగా తననూ,ఎమ్మెల్యేగా డాక్టర్ థామస్‌ను గెలిపించడానికి వెంకటేష్ చేసిన కృషి ఎనలేనిదిని గుర్తు చేశారు. అనంతరం చిత్తూరు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి స్వర్గీయ వెంకటేష్ పార్టీకి అందించిన సేవలు ఎనలేనివని గుర్తు చేసుకున్నారు. మరీ ముఖ్యంగా జీడీ నెల్లూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయ పరచడంలో కీలక పాత్ర పోషించారని తెలియజేశారు. ఆయన లాగా అంకిత భావంతో పనిచేసి, టిడిపికి పూర్వవైభవం తీసుకురావడానికి అందరం పాటు పడదామన్నారు.



# వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం : ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** సమాజ శ్రేయస్సు తోపాటు ప్రజారోగ్యం కోసం బిగ్ టివి చేపడుతున్న కార్యక్రమాలను ఎంఎల్ఏ డాక్టర్ పాశం సునీల్ కుమార్ అభినందించారు. ఆదివారం చెన్నూరులో జరిగిన వైద్య శిబిరంలో పాల్గొన్న గూడూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఛానల్ యాజమాన్యం సమాజ శ్రేయస్సుకు ఛానల్ ద్వారా పాటుపడుతూనే సమాజం లో పేదలకు వైద్యం అందుబాటులోకి తెచ్చేందుకు ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. గూడూరు మండలం చెన్నూరులో బిగ్ టివి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. కిమ్స్ హాస్పిటల్స్ సౌజన్యంతో ఎముకలు, నరాలు, హార్ట్ సాధారణ వ్యాధులకు, సంబంధించి వైద్య శిబిరం నిర్వహించారు. అలాగే విజేత ఐ హాస్పిటల్ సౌజన్యంతో కంటి వైద్య సేవలు అందించారు. ఈ శిబిరాలను గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన కూడా తోటి నాయకులతో కలసి పలు రకాల వైద్య పరీక్షలు చేయించుకుని అక్కడ ఉన్న రోగులకు వైద్య సేవలపై అవగాహన కల్పించేలా ప్రయత్నించారు. తిరుపతి పార్లమెంటు తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పూర్తి సహాయ సహకారాలు అందించారు. సాగునీటి సంఘం అధ్యక్షుడు హేమ కుమార్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కరుణాకర్ రెడ్డి, శ్రీకిరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి, నెలబల్లి భాస్కర్ రెడ్డి, తదితరులు ఎమ్మెల్యే వెంట ఈ కార్యక్రమానికి హాజరైన వారిలో ఉన్నారు. ఈ వైద్య శిబిరంలో రోగులను కిమ్స్ హాస్పిటల్ వైద్య నిపుణులు ఉదయ్ కిరణ్, తనీష్ రెడ్డి, అంజూష తదితరులు పరీక్షించి అనంతరం ఉచితంగా మందులను అందించారు.




# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వాకాడు, మేజర్‌న్యూస్:** గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో తహసీల్దార్ రామయ్య జెండాను ఘనంగా ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో అన్నపూర్ణరావు, ఎక్సైజ్ కార్యాలయం, వాకాడు సర్కిల్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్, ప్రభుత్వ కార్యాలయంలోని జెండాను ఘనంగాఆవిష్కరించారు. తహసీల్దార్ రామయ్య మాట్లాడుతూ మహానుభావుల త్యాగపలాలే స్వాతంత్ర్యం వచ్చిందని, కానీ పూర్తిగా జనవరి 26వ తేదీ 1950 సంవత్సరంలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని దేశ అధికార పరిపాలన పూర్తిస్థాయిలో వచ్చిందని ఆ సందర్భంగా గణతంత్ర దినోత్సవం జరుపుకోవడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జెండాను ఆవిష్కరించిన వారిలో ఎంపీడీవో అన్నపూర్ణ రావు, వాకాడు పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హుస్సేన్ భాష, సబ్ ఇన్స్పెక్టర్ నాగబాబు, ఎక్సైజ్ సీఐ ప్రసాద్, ఎంఈఓ నసీం అలీ, ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ ప్రవీణ్‌కుమార్, వివిధ శాఖల అధికారులు జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండల స్థాయి అధికారులు మాట్లాడారు.





# వికలాంగుడుకి నిత్యవసర సరుకులు అందజేత

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల గ్రామపంచాయతీలోని శ్రీరాములుగుడి వీధికి వికలాంగుడు ఎస్.హకీం బాషా కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని దివ్యాంగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఇర్షాద్ అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు నిత్యవసర సరుకులు అయిన బియ్యం, కూరగాయలు, పప్పు దినుసులను అందజేశారు. అలాగే ప్రభుత్వం నుంచి మంచానికే పరిమితమైన వారికి ఇచ్చే రూ.15 వేల పెన్షన్ ప్రభుత్వం అందజేసేలా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు. పెన్షన్ రూ.15 వేలు వచ్చేలా తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అంజద్ ఖాన్, కరీముల్లా, రఫీ, హయ్యద్ బాషా, రామ్మూర్తి, దివ్యాంగుల సంఘం ప్రధాన కార్యదర్శి మహమ్మదలీ, దివ్యాంగుల సంఘం సభ్యులు దిలీప్, ఆనందరాజు, అబ్దుల్ రహమాన్ పాల్గొన్నారు.



# విద్యాభివృద్ధి ద్వారానే గ్రామాభివృద్ధి

### గోవిందపల్లి పాలెంలో శ్రీభారత్ ట్రస్ట్ విద్యా వికాస కేంద్రం ప్రారంభం
### శ్రీ భారత్ ట్రస్ట్ చైర్మన్ కె కోటేశ్వరరావు

**వాకాడు, మేజర్‌న్యూస్:** గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఆ గ్రామం విద్యాభివృద్ధిలో నూటికి నూరు శాతం విజయం సాధించాలని శ్రీ భారత్ ట్రస్ట్ చైర్మన్ కె కోటేశ్వరరావు స్పష్టం చేశారు. అందులో భాగంగా తిరుపతి జిల్లా కోట మండలం గోవిందపల్లిపాలెంలో విద్యా వికాస్ కేంద్రం ప్రారంభించడం జరిగిందన్నారు. ఆర్థిక స్తోమత లేక,పేదరికం వలన మంచి చదువులకు విద్యార్థులు దూరం అవుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలనే లక్ష్యంతోనే శ్రీ భారత్ ట్రస్ట్ ద్వారా మంచి విద్యను, క్రమశిక్షణను అందించాలని విద్యా వికాస్ కేంద్రాల ద్వారా ఉచిత విద్యను అందజేస్తునట్లు కోటేశ్వరరావు తెలిపారు. ఇది నిరంతరం జరిగే కార్యక్రమం అన్నారు. విద్యార్థులందరూ కాన్వెంట్, కార్పొరేట్ స్థాయిలో పాఠశాలలకు వెళ్లలేని పరిస్థితుల్లో వేలాది కుటుంబాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో ప్రాథమిక విద్య ప్రారంభ దశలోనే వివేకవంతులు కాగలరని గుర్తించి మంచి ప్రతిభ గల విద్యార్థులుగా తీర్చిదిద్దే ప్రయత్నం శ్రీ భారత్ ట్రస్ట్ చేస్తుందని కోటేశ్వరరావు తెలిపారు.మత్స్యకార పిల్లలకు విద్యతో పాటు, యోగాసనాలు, క్రీడలు, ఆరోగ్యం తదితర విషయాల పై విద్యార్థులకు శిక్షణ ద్వారా తెలియజేయడం జరుగుతుందన్నారు.ప్రతి విద్యార్థికి వృత్తి నైపుణ్యం, కుటుంబ వ్యవస్థ పై గౌరవం, క్రమశిక్షణ, మంచి నడవడిక తదితర విషయాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. సేవా భావం పట్ల ఆసక్తి ఉన్నవారు. రాజకీయాల కతీతంగా శ్రీభారత్ ట్రస్ట్ తో కలిసి పనిచేయాల్సిందిగా కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సంక్షేమ సంఘం నాయకులు, మండలం ఎంపీపీ ఉపాధ్యక్షులు వి.వెంకట రమణయ్య, కె. చిన వెంకటేశ్వర్లు, గోవిందపల్లి పాలెం కాపులు కె.మస్తానయ్య. కె.నాగయ్య, జి. వెంకటేశ్వర్లు, కె.గోపాలయ్య, పాఠశాల ఉపాధ్యాయురాలు బి. సురేఖ తదితరులు పాల్గొన్నారు.

